# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

సంక్రాంతి ప్రత్యేక సంచిక - జనవరి - ఫిబ్రవరి 2019



**Telugu Jyothi**
January - February 2019

A Literary Magazine from
**Telugu Fine Arts Society**

NRITYA MADHAVI GROUP

Imparting Knowledge ... Comprehensively

# Nritya Madhavi Group

***Imparting Knowledge … Comprehensively***

*Kuchipudi dance lessons By* ***Guru Smt. Divya Yeluri***

*Founder/Artistic Director, Nritya Madhavi School Of Dance*

***Off: 732-902-2131,Cell:908-397-2681,Other:908-397-7914***

***Email: NrityaMadhavi@gmail.com***










Nritya Madhavi School of Dance

Where words fail, dance and music speak

***Congratulations***
***and***
***Best Wishes to***
***TFAS Deepavali***
***Celebrations***
***from***
***Nritya Madhavi***



***An Odyssey Of Cultural Entanglement***

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: **http://www.tfas.net**

**Board of Trustees 2018-2020**

**President**
**Sudhaker Uppala**
9 Yardley Ct,
Franklin Park, NJ 08823
(732) 491-6503
*president@tfas.net*

**Vice President**
**Ranga Madisetty**
5 Woodbury Ct,
Edison, NJ 08820
(732) 470-7055
*vicepresident@tfas.net*

**Secretary**
**Madhu Rachakulla**
14 Clemmens Ct
Edison, NJ 08820
(913) 220-9172
*secretary@tfas.net*

**Treasurer**
**Renu Tadepalli**
12 Mistflower Lane
Princeton Jn, NJ 08550
(732) 539-2848
*treasurer@tfas.net*

**Membership Services**
**Damu Gedala**
(856) 577-7112
*membership@tfas.net*

**Cultural & IT Services**
**Venu Yeluri**
(908) 397-7914
**Prameela Gopu**
(732) 670-6575
*events@tfas.net*
*it@tfas.net*

**Youth Services**
**Jyothi Gandi**
(732) 208-9599
*youth@tfas.net*

**Community Services**
**Usha Darisipudi**
(732) 718-4184
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor

## అధ్యక్షుని కలం నుండి...



తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. తెలుగు జ్యోతి పునరుద్ధరణ తరువాత వచ్చిన రెండవ సంచిక ఇది. దీనిని డిజిటల్ రూపంలో అందిస్తున్నాము. తరువాయి సంచిక (ఉగాది ప్రత్యేక సంచిక) అచ్చు ప్రతి చేయాలని సంకల్పం.

తెలుగు కళా సమితి దీపావళి సంబరాలు మీ అందరి అభిమానంతో చక్కగా జరిగాయి. తరువాయి పేజిలో ఈ కార్యక్రమ వివరాలు పొందు పరిచాము. స్వచ్ఛంద సేవకులకు, హాజరైన సభ్యులకు, కార్యవర్గానికి, ధన సహకారాన్ని అందించిన దాతలకు, చక్కటి ప్రదర్శనతో అలరించిన స్థానిక కళాకారులకు, రేవంత్ బృందానికి మా కృతజ్ఞతలు. కొన్ని ఎంపిక చేసిన ఛాయా చిత్రాలు, ఆటల పోటీల విజేతలు, సాంస్కృతిక పోటీల విజేతల వివరాలు ఈ సంచికలో ప్రచురించాము.

ఈ సంచిక మీకు చేరే సరికి సంక్రాంతి కార్యక్రమం కూడా జరిగి ఉంటుంది. యువతకై ప్రత్యకంగా రుపొందించిన సంక్రాంతి కార్యక్రమం కూడా మీకు నచ్చినదని తలుస్తాను. సంక్రాంతి వివరాలు, విశేషాలు, ఛాయా చిత్రాలు మరియు బహుమతి గ్రహీతల వివరాలు తరువాయి సంచికలో ప్రచురిస్తాము.

మార్చి నెలలో (31 నాడు) శాస్త్రీయ సంగీత సమ్మేళనం త్రిమూర్తి డే ఉత్సవాలు జరగబోతున్నాయి. అలాగే ఉగాది సంబరాలు ఏప్రిల్ 20నాడు జరగబోతున్నాయి. వివరాలు తొందరలో మీకు పంపిస్తాము. గత సంవత్సరం జరిగిన కార్యక్రమాలకు మీరు చూపించిన ఆదరణ వీటికి కూడా చూపిస్తారని మా అభిలాష.

సరిక్రొత్త రూపులో మీ ముందుకు వచ్చిన తెలుగు జ్యోతి సంచికపై మీ అభిప్రాయాలు, సలహాలు మాకు పంపించండి. అలాగే తెలుగు జ్యోతి ప్రచురణకు, కూర్పుకు మాకు సహాయం కావాలి. తెలుగు జ్యోతి సంపాదక వర్గంలో కాని, మరేదైనా విభాగంలో సహాయ పడాలనుకొంటే మమ్మల్ని (editor or president or secretary ) సంప్రదించగలరు.

మీ

ఉప్పల అనంత సుధాకర్

అధ్యక్షులు, తెలుగు కళా సమితి

# ఆనందోత్సాహాలతో జరిగిన న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి దీపావళి వేడుకలు

2018 (విళంబి నామ సంవత్సర) దీపావళి వేడుకల్ని న్యూజెర్సీ తెలుగువారు తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్లెయిన్ ఫీల్డ్ హైస్కూల్, న్యూజెర్సీలో ఆదివారం, నవంబర్ 18వ తేదీన ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. Westwood Entertainment సహకారంతో, కన్నులవిందుగా జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1250 మంది తెలుగు వారు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. తెలుగు కళా సమితి నిర్వాహకులు ధనలక్ష్మి పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల మాట్లాడుతూ తెలుగు కళా సమితి నిర్వహించే వేడుకల్లో దీపావళి ప్రతిష్టాత్మకమైన వేడుకగా భావిస్తామని, తెలుగువారి కళలు, సంస్కృతి, సాంప్రదాయం నలుమూలలా విస్తరణకు దోహదపడే విధంగా నిర్వహిస్తామని తెలియచేసారు. తెలుగువారంతా సంఘటితమై ఒకరినొకరు సహాయం చేసుకుంటూ అన్ని రంగాలలో అందరికంటే ముందు ఉండాలని విజ్ఞప్తి చేసారు.

గత సంవత్సరకాలంగా ప్రచురణకు నోచుకోని తెలుగు కళా సమితి వారి సాహిత్య పత్రిక "తెలుగుజ్యోతి" ని తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల వ్యక్తిగత శ్రద్ధతో తిరిగి పునరుద్ధరించారు. వేదికపై పలువురు పెద్దలమధ్య సంపాదకులు శ్రీ విజ్ఞాన్ కుమార్ గారు తెలుగుజ్యోతి అచ్చుప్రతిని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి శ్రీమతి శ్రీలక్ష్మి కులకర్ణి మరియు శ్రీమతి దీప్తినాగ్ యాయవరం వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. దీపావళి సందర్భంగా జరిగిన పోటీల్లో విజేతలకు తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులుచే బహుమతి ప్రదానం జరిగింది. సాంస్కృతిక కార్యదర్శులు శ్రీ వేణు యేలూరి, శ్రీమతి ప్రమీల గోపు మాట్లాడుతూ ఈసారి సాంస్కృతిక పోటీలకు విశేష స్పందన లభించిదని, సుమారు 160 మంది పాల్గొన్నారని తెలియచేసారు. వీరిద్దరి ఆధ్వర్యంలో ఆద్యంతం తెలుగుదనం, తెలుగు కళలు, సాహిత్యం ఉట్టిపడుతూ సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో అలరించాయి. యువజన కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి మరియు కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి ఉషా దరిసిపూడి సాంస్కృతిక పోటీల నిర్వహణలోను, సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పనలోనూ ముఖ్యపాత్ర వహించారని తెలుగు కళా సమితి కార్యవర్గం అభినందించింది.

తెలుగు కళా సమితి సంస్థకు అనేక సంవత్సరాలుగా విశిష్టసేవ చేసిన కీర్తిశేషులు శ్రీ ప్రేమ్ నందివాడ, శ్రీమతి ప్రభ రఘునాథ్, శ్రీ రామకృష్ణ సీతాల గారికి సేవాపురస్కారలను తెలుగు కళా సమితి కార్యవర్గం అందచేసింది.

ఈ వేడుకలలో యువజన కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి ఆధ్వర్యంలో తెలుగు కళా సమితి వారి యువత పలు విభాగాలలో సేవలు అందించారు. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి ఉషా దరిసిపూడి వెండర్స్ నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సీతాల గారి ఆధ్వర్యంలో వాలిబాల్, క్రికెట్, బాడ్మింటన్, టెన్నిస్ క్రీడల పోటీలు నిర్వహించామని తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ రంగా మాడిశెట్టి తెలియచేసారు.

ఈ దీపావళి వేడులల్లో భాగంగా శ్రీమతి రాధ కాశీనాథుని, డాక్టర్ వైదేహి శశిధర్, మరియు భావరాజు భారతి గార్లచే "సాహిత్య భారతి" సంస్థ తరఫున తెలుగు సాహితీ కార్యక్రమం జరిగింది. పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్న ఆ కార్యక్రమంలో అనేక వక్తలు ప్రసంగించారు.

మధ్యాహ్న కార్యక్రమాల అనంతరం సాయత్రం ఆరు గంటలకు తెలుగు కళా సమితి ట్రస్టీ శ్రీదాము గేదెల ఆధ్వర్యంలో షడ్రసోపేతమయిన విందుభోజనంతో సాయంత్రం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కోశాధికారి శ్రీమతి రేణు తాడేపల్లి ఈ దీపావళి కార్యక్రమం టిక్కట్లు అమ్మకం, రిజిస్ట్రేషన్ డెస్కు నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు తెలుగు వారిని తమ ఆటపాటలతో ఇండియన్ ఐడల్ శ్రీ రేవంత్ తన బృందంతో రంజింప చేసారు. ప్రముఖ సినీనటుడు నిఖిల్, ప్రముఖ సినీనటీమణి అవిక గోర్ వేడుకలకు రావడం హైలైట్‌గా నిలిచింది. వారిద్దరూ అందరితోనూ కలిసిపోయి మాట్లాడుతూ, అందరినీ ఉత్సాహపరుస్తూ, నిర్వహించిన ఆట, పాట.. ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియన్ ఐడల్ విన్నర్ రేవంత్, పృథ్వీచంద్ర, మౌనిమ సూపర్ డూపర్ హిట్‌సాంగ్స్‌తో ప్రేక్షకులను అలరించారు. స్టేజిమీద వారితో కలిసి చిన్నారుల, పెద్దల ఆటలతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉత్సాహ భరితంగా సాగింది.

తెలుగు కళా సమితి టీమ్ ఈ వేడుకలను బాగా నిర్వహించిందని, సంప్రదాయాన్ని మరచిపోకుండా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు వక్తలంతా తెలుగు కళా సమితిను అభినందించారు. న్యూజెర్సీ వ్యాపారస్తులు తమ సేవల్ని, ఆభరణాలు, వస్త్రాలు, పుస్తకాలు వగైరా ప్రదర్శించి సందర్శకుల్ని ఆనంద పరచారు. మీడియా ప్రతినిధులుగా శ్రీ ఉజ్వల్, శ్రీ శ్రీధర్ చిల్లర, శ్రీ డాన్ నందన్, శ్రీ విలాస్ జంబుల, శ్రీ గోపి తాటి వ్యవహరించారు. చివరిగా కొత్తగా చేరిన సభ్యులకు, స్వచ్ఛంద సేవకులకు మరియు ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులకు, కార్యవర్గానికి, ధన సహకారాన్నందిస్తున్న స్పాన్సర్స్ కి కార్యదర్శి మధు రాచకుళ్ళ ధన్యవాదాలు చెపుతూ జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.



# సంపాదకీయం

సంక్రాంతి అంటే సమ్యక్ క్రాంతి, మంచి వెలుగు అని అర్ధం చెప్తారు పెద్దలు

సూర్యుడు మకర రాశి లో కొచ్చి
వెలుగూ, వేడీ, రోజుల పొడుగూ పెఱిగే కాలం.
పొలాల నుంచి ధాన్యం చేతికొచ్చే కాలం
అక్కయ్యలూ, బావగార్లూ ఇంటికొచ్చే కాలం
అక్కడ పొలాల్లో చేటలతో ధాన్యం తూర్పార బట్టే కాలం
మనకిక్కడ shovels తో మంచునెత్తి
పోసుకునే కాలం.
ఆ మంచు రోజుల్లో జఱిగింది మన తెలుగు
కళా సమితి సంక్రాంతి సమారోహం
ఆ మంచు బాధలు మఱిపిస్తూ జఱిగింది మన తెలుగు
కళా సమితి సంక్రాంతి సమారోహం

సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేది వాకిట్లో గొబ్బెమ్మలూ, రంగు రంగుల ముగ్గులూ, హరి దాసులూ, గంగిరెద్దులూ, పట్టు పావడాలూ, జడ కుచ్చులతో కిల కిలలాడే చిన్నారులూ. మన సమారోహంలో ఇవన్నీ పుష్కలంగా కనిపించాయి. మఱిక సకినాలూ, అరిసెలూ, నువ్వుండలూ, పొంగళ్ళూ అన్నీ కనిపించాయి వంటల పోటీల్లో. దాదాపు పాతిక సంవత్సరాలనుండీ జఱుగుతున్నా, ప్రతి ఏటా నిత్య నూతనంగానే జఱుగుతుందిది. ఆ రోజు జఱిపిన పందేలలో వందకి పైగా పెద్దలూ, చిన్నారులూ (sub juniors), చిఱుతలూ (juniors), యువతా (seniors) పాల్గొన్నారు. వాళ్ళందఱికీ ప్రతి యేటి లాగే ఈ యేడు కూడా కాశీనాథుని రాధ గారూ, (స్వర్గీయ) సాంబశివ రావు గార్ల ఔదార్యంతో ఏర్పరచిన నిధితో బహుమతి ప్రదానం జఱిగింది.

హితేన సహితం సాహిత్యం, ఆలోచనాత్మకం సాహిత్యం అని సాహిత్యానికున్న నిర్వచనాలు. ఈ సంక్రాంతి సందర్భంలో ఆ నిర్వచనాలని జ్ఞప్తికి తెచ్చుకుని వాటికి అనుగుణంగా మీకు హితం చేకూర్చేవి, ఆలోచనలు రేకిత్తించేవి కొన్ని కథలూ కవితలూ మీ ముందుంచుతున్నాం. వాటిలో కొన్ని:

- 'మత్తు వదలరా, నిద్దుర మత్తు వదలరా ---, బద్ధకం ఝాడించరా' అని ప్రబోధన చేశారు సుధాకర్ గారు. ఆ పద్యం పత్రికలో వేసుకోవడమేనా, చదివి ఆచరణలో పెట్టడం ఏమైనా ఉన్నదా అనడిగింది మా కాంత.
- '...ఐనా మనిషి మాఱలేదూ...., తప్పవు అబలకి అగచాట్లూ' అని వాపోయారు దమయంతి గారు. నిజమే కదా అనిపించింది.
- 'మనకెన్ని కథలున్నాయో' అని లెక్క బెట్టి మఱీ చూపించారు వేణు గారు. Fyodor Dostoyevsky కాబోలన్నాడు, All our stories have come out of Gogol's 'Overcoat' అని. వేణు గారు మనకా Overcoat తెఱిచి చూపిస్తున్నారా అనిపించింది ఆ కథ చదువుతుంటే.
- 'మేడ్ ఇన్ అమెరికా', ఏ దేశమేగినా ఎందు కాలిడినా మన పిల్లల పెళ్ళిళ్ళూ, మన పాలిట కడగండ్లూ.
- ఈ సంచికలో ఒక కొత్త విశేషం, సినీమా ప్రహేళిక. ప్రయత్నించండీ, మీ సినీమా పరిజ్ఞానం పరీక్షించుకోండి. ఉష గారు చేస్తున్న సవాళ్ళకి సమాధానం చెప్పండి.

ఈ సంచిక మీ చేతిలోకొచ్చేటప్పటికి సంక్రాంతి కేవలం ఒక జ్ఞాపకంగా మిగుల్తుంది, పుట్టెడు మంచు మాత్రం వాస్తవమౌతుంది. మంచు ఎత్తి పోసుకున్న తరువాత హాయిగా ఒక Hot Chocolate కలుపుకుని తెలుగు జ్యోతిని ఆసాంతం చదవండి.

చదివి ఎలా ఉందో చెప్పండి editor@telugujyothi.com కి

శలవు

## సంపాదక వర్గం

ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), సంగుభొట్ల లత ( Associate Editor)

## BOT Representatives

దరిసిపూడి ఉష (Associate Editor), గండి జ్యోతి


BBI Law Group, P.C.
Immigration Law Firm
A Tradition of Excellence.
Immigration Law Firm Specializing in:
Employment Based Immigration Matters
Family Based Immigration Matters
EB-5 Investor Visas and Other Investor Treaty Visas
Litigation Services
Other Immigration Matters
Bhanu B. ILINDRA, Esq.,
Attorney-At-Law
Call us
703-496-7722
1037 Sterling Rd #102,
Herndon, VA 20170
15 Corporate Pl S #406,
Piscataway Township, NJ 08854
www.bbilawgroup.com
contact@bbilawgroup.com

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 3 |
| తెలుగు కళా సమితి దీపావళి వేడుకలు – నివేదిక | 4 |
| సంపాదకీయం | 5 |
| తెలుగు కళా సమితి కార్యవర్గం | 7 |
| అమ్మగారిల్లు : ఆర్. దమయంతి | 9 |
| Diwali Cultural Events - Winners | 12 |
| Diwali Sports Competitions - Winners | 14 |
| వేమూరి రామనాథం – తెలుగు జ్యోతి – మెఱుపులు : శ్రీమతి భారతి భావరాజు | 17 |
| మెఱుపులు – గోళ ఉష్ణోగ్రత - అర్థికములు : ఆచార్య వేమూరి రామనాథం | 18 |
| బద్ధకపు వలలో భవిష్యత్ చితుకు, ఆనందము చిత్తు : విసు | 15 |
| సంక్రాంతి : చంగల్వ | 20 |
| సినీ ప్రహేళిక : దర్శిపూడి ఉష | 21 |
| ఆధునిక సమాజం మరుగునపడ్డ కళలు – హరికథలు : చంగల్వ | 23 |
| Pictures From TFAS Diwali Events | 22,24 |
| మాట్లాడ్డానికో మనిషి కావాలి...! : జడా సుబ్బా రావు | 25 |
| TFAS Accounts (Picnic, Sangitha Vibhavari) | 26 |
| మేడ్ ఇన్ అమెరికా : మందపాటి సత్యం | 27 |
| TFAS Community Services Awards Winners | 30 |
| కథ చెబుతా వింటారా? : వేణు వింజమూరి, చికాగో | 31 |
| వానల్లు కురవాలి దేవుడా : MK | 37 |


Opinions expressed in this volume are those of the authors and not of TFAS.

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2018 - 2020



**Sudhaker Uppala**
President



**Ranga Madisetty**
Vice President



**Madhu Rachakulla**
Secretary



**Renu Tadepalli**
Treasurer



**Venu Yeluri**
Cultural & IT Chair



**Prameela Gopu**
Cultural & IT Chair



**Jyothi Gandi**
Youth Chair



**Damu Gedala**
Membership Chair



**Usha Darisipudi**
Community Chair

## Advisory Board



**Anand Paluri**
Chair



**Ram Kolluri**
Member



**Sudhakar Rayapudi**
Member



**Dr. Janani Krishna**
Member



**Hari Eppanapally**
Member

## Telugu Jyothi

**Utukuri Vignana Kumar**
Editor



# అమ్మగారిల్లు

-ఆర్. దమయంతి

బాల్కనీ లో కుర్చుని పేపర్ చదువుకుంటున్న భర్త చేతి కి కాఫీ కప్ అందిస్తూ చెప్పింది వరలక్ష్మి - "అబ్బాయి మీతో ఏదో మాట్లాడాలని అనుకుంటున్నాడండీ! నిన్న రాత్రి అడిగాడు - 'డాడీ ఏం చేస్తున్నాడు?' అని. మీరు నిద్రపోతున్నారని లేపలేదు. మళ్ళా పొద్దున ఆఫీస్ కెళ్తూ అడిగాడు. నాన్న లేచారా అమ్మా?' అని.

"ఊ" అంటూ పేపర్ మడిచి పక్కన పెట్టి, కాఫీ కప్ అందుకున్నాడు.

జవాబు చెప్పకుండా, ఆలోచిస్తూ కాఫీ సిప్ చేస్తున్న భర్త వైపు చూసింది. మళ్ళా తనే మాట్లాడింది. "ఇల్లు అమ్మకం గురించేమైనా అడుగుతాడనుకుంటా.." అంది సందేహంగా. ఆయనకెదురుగా కుర్చీ జరుపుకుని కుర్చుంటూ.

"అవును. అదే. దాని గురించే అడుగుతున్నాడు. కిందటి నెలే చెప్పాడు. అమ్మేయమని."

"మీరేమన్నారు?" - వెంటనే ప్రశ్నించింది.

ఆయన తలూపాడు. అవునూ కాదన్నట్టు.

" అదే, మరి. మీరు ఏ మాట తేల్చడం లేదని కాబోలు. - వాడు కొంచెం..." అని ఏదో చెప్పబోయి, తటపటాయిస్తూ ఆగింది.

ఆయనకర్ధం కాకపోతే కదా. - ఆ మిగిలింది ఆమె చెప్పకపోయినా?

హైదరాబాద్ లో పాతికేళ్ళ కిందట - నూట యాభై గజాల స్థలం తీసుకుని రెండు పడక గదుల డాబా ఇల్లు కట్టుకున్నాడు. కాల మహిమలో అది హాట్ ప్రాపర్టీ గా అయిపోయింది.

ఇప్పుడది అమ్మితే కోటి పై మాటే కానీ, తక్కువ కాదు.

ఇల్లమ్మి తనకిస్తే బెంగళూర్ లో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్ తీసుకుని సెటిలైపోదామని కొడుకు ప్లాన్ చేస్తున్నాడు. ఆ మాట తండ్రికి వివరించాడు కూడా.

ఆయన సరే అనే అన్నాడు.

కానీ...తను మరచిపోకూడని అత్యంత ప్రధానమైన సంగతే మరిచిపోయాడు.

"ఏమిటి, ఆలోచిస్తున్నారు? మనం అనుకున్నదే కదా! ఇల్లమ్మేసి, అబ్బాయి దగ్గరకొచ్చి వుండాలనీ?" - గుర్తు చేసింది వరలక్ష్మి.

'అవును. ' అన్నట్టు తలూపాడు.

వెంకట్రావ్ రిటైరైపోయి పదేళ్ళు కావొస్తోంది. కొడుకూ కోడలు ఉద్యోగ రీత్యా బెంగుళూర్ లో వుంటున్నారు. ఆ వాతావరణానికి అలవాటైపోవడం వల్లో ఏమో కానీ హైదరాబాద్ కి షిఫ్ట్ అయ్యే ఉద్దేశం లేదని తేల్చేసారు.

వున్న ఒక్క కూతురికీ పెళ్ళి చేసి బాధ్యత తీర్చుకున్నారు. ఆమె వైజాగ్ లో వుంటోంది. ఇద్దరు పిల్లలు. భర్తా, సంసారం, బాధ్యతలతో సతమతమౌతూ వుంటుంది.

తామిద్దరూ ఒకరికొకరు తోడుగా ఆ సొంత గూట్లోనే వుంటూ కాలం గడిపేయాలనే అనుకున్నారు కానీ, మొన్న హఠాత్తుగా అర్ధ రాత్రి పూటా, ఉరుములా వచ్చిన హార్ట్ స్ట్రోక్ కి ఇద్దరూ ఎంత అతలాకుతలం అయిందీ తలచుకుంటేనే వణుకు పుడుతోంది. సమయానికి ఆదుకునే తోడు లేక భార్య పడ్డ తిప్పలు, కష్టాలు చూసి.. ఆయన కంగారు పడిన మాట వాస్తవం. ఒకరి కొకరం అనుకున్నాడు కానీ, శరీరం మాట వినక కూలబడితే ఆ ఒక్కరికి ఈ ఒక్కరు ఏ మాత్రం చాలదన్న సత్యం ప్రత్యక్షం గా అనుభవంలోకొచ్చింది.

ఎలాగో అలా ఆసుపత్రిలో పడి, కోలుకుని ఇల్లు చేరాడు కానీ.. దిగులు మాత్రం విడవకుండా పట్టుకుంది. ఈ వయసులో తమకి ఎప్పుడు ఏం ముంచుకొస్తుందో ఏమో! కొడుకు దగ్గర చరమ జీవితాన్ని గడపడం మేలనిపించింది.

వెంటనే నే ఫామిలీ మీటింగ్ ఏర్పాటు చేసాడు.

అన్నీ క్లియర్ గా మాట్లాడుకున్నారు. అందులో భాగం గా ఇల్లమ్మేస్తే వచ్చే డబ్బు, పంపకం గురించి కూడా వివరించాడు. కొడుకూ కోడలూ సంతోషం గా ఒప్పుకున్నారు. కూతురు మాత్రం మౌనంగా తలూపింది.

అమ్మకానికి ముందు ఒక ఆర్నెల్లు తన దగ్గరకొచ్చి విశ్రాంతి తీసుకోమన్నారు కొడుకూ కోడలూ.

అప్పటి దాకా, కొడుకింటికి ఏదో చుట్టం చూపుగా వెళ్ళి రావడమే తప్ప, ఏ నాడూ నిలకడగా ఒక్క నెలన్నా వుండి ఎరగరు - ఆ దంపతులు.

అందుకే ఇంటికి తాళం పెట్టి, పక్కింటి స్నేహితునికి ఇల్లప్పగించి బయల్దేరి వచ్చారు - బెంగుళూరుకి.

ఏ మాట కామాటే చెప్పుకోవాలి. తల్లి తండ్రులకి ఎలాటి అసౌఉకర్యం కలగకుండా చూసుకుంటున్నాడు రవి.

వాళ్ల కొక విశాలమైన బెడ్ రూం ఏర్పాటు చేసాడు. అందులోనే టీవీ, డబల్ కాట్ బెడ్, బట్టల అలమరాలు, అటాచ్డ్ బాత్ రూం, బయట చిన్న బాల్కనీ, అన్నీ సౌకర్యాలూ వున్నాయి. అచ్చు ఫైవ్ స్టార్ హోటెల్ లో సూట్ లా.

కాలం గడవకపోవడమూ లేదు. మార్నింగ్ , ఈవినింగ్ వాకింగ్ కెళ్ళొస్తారు దంపతులు. కులాసా గా కబుర్లు చెప్పుకుంటూ బ్రేక్ ఫాస్ట్ చేసి, స్నానం చేసాక టీవీ చూసుకుని, మధ్యాహ్నం లంచ్ చేసి, కునుకు తీసి లేస్తారు. ఆ పైన, టీ స్నాక్ సేవించి మళ్లా వాకింగ్ కెళ్లి వస్తారు.

చీకటి పడుతుండంగా ఆఫీస్ నించి కోడలొస్తుంది. పండూ,

# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**




# సంక్రాంతి సంబరాలు
# *Sankranthi Sambaralu*

**On January 27, 2019 (Sunday) from 9.00 am to 4.00 pm**

**Sri Venkateswara Temple, 1 Balaji Temple Drive, Bridgewater, NJ 08807**
**(Old Auditorium and Sannidhi Hall)**

**Last Date for Competitions Registration: Jan 21, 2019**







## COMPETITIONS

- Sankranthi Vantalu (Cooking)
- Rangoli (Muggulu)
- Posters/Collage
- Fancy Dress
- Telugu Text Reading
- Telugu Poem Recital
- Telugu Speaking



## OPEN GROUP PARTICIPATION

- **Vocal** *(Folk, Light Music, Classical)*
- **Dances** *(Semi-classical, Classical, Folk, Movie)*
- **Telugu Skits** *(Group of minimum 4 required for the above categories)*
- **Bommala Koluvu**

**Prizes for all Competitions**

**Register at : www.tfas.net**

digitalaya • +91 9246578478

Media Partners:

**For additional details contact:**

Sudhaker Uppala 732 491 6503 • Ranga Madisetty 973 207 0132 • Madhu Rachakulla 913 220 9172 • Renu Tadepalli 848 248 7285
Damu Gedala 856 577 7112 • Prameela Gopu 732 670 6575 • Venu Yeluri 908 397 7914 • Jyothi Gandi 732 208 9599 • Usha Darisipudi 732 718 4184

ఫలమూ ఇస్తుంది. డిన్నర్ తయారు చేస్తుంది. కొడుకొస్తాడు. అందరూ కలిసి డిన్నరు పూర్తి చేస్తారు. కాసేపు వార్తలు చూసి, గుడ్నైట్ చెప్పి గదిలోకొచ్చి నిద్రపోతారు.

సినిమాలు, షికార్లు, అబ్బాయి స్నేహితుల ఇళ్లల్లో జరిగే శుభకార్యాల విందులూ, శలవు దినాల్లో విహారాలతో వాళ్ళిద్దరికీ కాలం ఇట్టే గడచిపోతోంది.

ఇక తాము ఇక్కడ సెటిలైపోవచ్చు అనుకుని ఆనందించారు. ఇల్లు అమ్మకానికి పెట్టేయాలనీ నిర్ణయించేశాడు వెంకట్రావ్.

కానీ...అంతలో గుర్తొచ్చింది. 'నీకేమైనా పిచ్చా?' వొద్దంటూ మనసు బలం గా అడ్డుకుంటోంది. అందుకు కారణం - కొడుకు కాదు. - కూతురు. 'తన సూటి మార్గం తను ఎంచుకున్నాడే కానీ, ఇదేమిటీ కూతుర్ని మర్చిపోయాడు?' గుర్తుకురాగానే నాలిక కరుచుకున్నాడు. తెలీక చేసిన అపరాధం తెలిసాక కలిగే అపరాధ భావం ఆ క్షణం లో ఆయన్ని కదిలించేసింది.

ఆ వెనకే గౌతమి రూపం కళ్ల ముందు మెదిలింది.

★★★★★★

గల గలా పారే గోదావరి లాటి గౌతమి - వివాహం తర్వాత నిశ్శబ్ద నది లా మారిపోయింది.

పిల్లనిచ్చేటప్పుడు ఏ తండ్రి అయినా అబ్బాయి చదువు, ఉద్యోగం, ఆస్తి మాత్రమే చూస్తాడు. ఎందుకంటే అవే పైకి కనిపిస్తాయి కనక. అవి మాత్రమే అమ్మాయిని సుఖపెట్టగల అర్హతలు గా చలామణి లో వున్నాయి కనక.

కానీ, అతన్లోని - బలహీనతలు, దుర్మార్గం, శాడిజం లక్షణాలు కూడా పైకి కనిపిస్తే, - ఏ తండ్రీ చేతులారా తన కన్న బిడ్డ జీవితాన్ని నరకంలోకి తోయడు.

ఏ స్త్రీ అయినా - నిప్పుల పరుపు మీంచి నడచి సురక్షితంగా తిరిగి రాగలదేమో కానీ.. ఒకసారి పెళ్లయి కాపురానికెళ్ళిన ఆడపిల్ల బ్రతుకెంత అగ్ని గుండమైనా, కాలిపోతాననే అంటుంది కాని కాదనుకుని రాలేనంటుంది.

కాలం మారిందంటారు. విడాకుల సంఖ్య పెరిగిందంటున్నారు. కానీ .. స్త్రీ మానసిక అశాంతి శాతం ఎంత తగ్గిందో మాత్రం ఎవరూ చెప్పరు. చెప్పలేరు. కారణం స్త్రీ హృదయాన్ని చదవగల శాస్త్రాలు ఇంకా పుట్టలేదు. ఏ శాస్త్రజ్ఞుడూ రాయలేదు కనక.

బాధితురాలిని చావనీయక అడ్డుపడే కన్న పేగు బంధం .. బ్రతకనీయని తాళి బొట్టు బందీతనం - రెంటి మధ్య నలిగిపోతున్న సగటు భారతీయ స్త్రీ గౌతమి కూడా. మొగుడు పెట్టే టార్చర్ ని భరిస్తూ బ్రతుకుతోంది. ఇంకా భరించగల శక్తి కోసం వెదుకుతోంది. సీతా దేవి సహనం స్త్రీలలో ఇంకా ప్రవహిస్తూనే వుందనడానికి నిదర్శనం గా కనిపిస్తుంది గౌతమి.

ఆమె అంతరంగం ఆయనకి బాగా తెలుసు. ఆమె సుఖ పడటం లేదన్న సంగతి తెలిసి..ఆ తండ్రి లోలోనే ఏడ్చేవాడు. నిశ్శబ్దంగా. నిస్సహాయత ఆవేశం గా మారాక అనేవాడు." వాణ్ణొదిలొచ్చేయమ్మా నేనున్నా గా నీకు" అని.

అందుకు గౌతమి ఏమంది?

-"నేనంటే వచ్చేస్తాను నాన్నా. కానీ, నా పిల్లలకి నాన్నని తేలేను కదా!" అంటూ బేలగా చూసింది. జవాబివ్వలేకపోయాడు. కానీ కూతురి అమాయకత్వానికి కోపమేసి - "నాన్సెన్స్ కాలం మారింది. నువ్వూ మారాలమ్మా" అన్నాడు కఠినంగా.

"హు! కాలం మారింది కరక్టే, కానీ వ్యవస్థ మారలేదు కదా నాన్నా?"

"ఎవరన్నారు మారలేదని? వాడికి డైవోర్స్ ఇచ్చేయి, మళ్ళా పెళ్ళి.."

"ఉష్. ఏమిటా హద్దూ అదుపూ లేని అమంగళపు మాటలూ, మీరూ?" అంటూ మధ్యలో అడ్డుకుంది భార్య.

తండ్రి వైపు చూసి, వేదాంతి లా నవ్వి అంది గౌతమి. "చూసారా నాన్నా, అమ్మకే అంత అమంగళ కరం గా వినిపిస్తోంటే కనికరం లేని లోకానికదెంత కాని మాటో కదూ? - ఉన్న వివాహ బంధాన్ని తెంపుకుని నేను వస్తే, నాకు మళ్ళా వివాహం చేస్తానంటున్నారు చూసారా? అదే ఈ వివాహ వ్యవస్థ కున్న గొప్పదనం నాన్నా. ఏ యుగం లో అయినా ఆడపిల్ల స్థానం అక్కడే కానీ, ఇంకెక్కడా లేదని అర్థమైపోవట్లేదూ?"

పెళ్ళి విలువైనది కాబట్టే కట్నాలిచ్చి మరీ కొనుక్కుంటారు అత్తారిళ్ళని. కాదు ఆరళ్ళని.

నాన్నా! ఎంత మారిన కాలం లో అయినా ఏ తండ్రి కానీ .. తన కూతుర్ని ఒక మగాడికిచ్చి పెళ్ళి చేసి వెళ్ళి రమ్మంటాడే కానీ .. పెళ్ళి చేయకుండా అతనితో వెళ్ళి వుండమని చెప్పడు. ఎందుకంటారు?" కూతురి ప్రశ్న కి చికాకు పడుతూ.."ఛ. అలా ఎలా అంటాడు ..అంత అప్రతిష్టపు మాటని?" అన్నాడు చికాగ్గా ముఖం చిట్లిస్తూ.

"అదే నాన్నా తేడా! పెళ్ళి లేకుండా మగాడితో ఆడది కలిసి ఎలా వుండలేదో, పెళ్లయి, పిల్లలు కలిగాక ఆ తల్లి కూడా ఆ మగాణ్ణి వీడి రాలేదు, అది కాని పని అని చెబుతున్నా".

"ఒకసారి బోన్లోకి వెళ్ళాక, పులి అయినా పిల్లి తో సమానమే. ఆడదాని జీవితంలో పెళ్ళి కూడా అంతేనేమో నాన్నా. ఎంత చదివి సంపాదించే స్త్రీ కైనా - పెళ్ళి తర్వాతి జీవితం ఒక పజిల్. ఖాళీ గడిని పూరించుకున్నట్టే .. శూన్యమైన చోట ఆశల్ని నింపుకోవాలి, అర్థం వెతుక్కోవాలి."

అయన తల దించుకున్నాడు.

తన మాటలు తండ్రిని బాధ పెట్టాయని గ్రహించగానే ఎలెర్ట్ అయ్యింది గౌతమి. "నాన్నా. ఇక్కడకొచ్చి నాల్గు రోజులు హాయిగా గడిపి వెళ్తే చాలు. నన్ను ఏ కష్టాలూ బాధపెట్టలేవు. నిజం నాన్నా. వైజాగ్ లో ట్రైన్ ఎక్కగానే నన్ను నేను మర్చిపోతాను. హైదరాబాద్ కి రాగానే మనసంతా దూది పింజైపోతుంది. ఇల్లెప్పుడొస్తుందా అని తహ తహ గా వుంటుంది."

# TFAS Diwali Celebrations—November 2018

## Cultural Competitions Winners

| Category | First Prize | Second Prize | Third Prize |
|---|---|---|---|
| **Solo Classical Singing (Juniors)** | Shreya Swamy | Ashmita Tippabhotla, Karunya Chittamuri | Sriya Ayalasomayajula Harika Appalla (Special Prize) |
| **Solo Classical Singing (Seniors)** | Srinidhi Ayalsomayajula | Swati Pulipati | Valli Vinjamuri |
| **Solo Non-Classical Singing (Juniors)** | Ashmita Tippabhotla | Disha Varkala | Karunya Chittamuri |
| **Solo Non-Classical Singing (Seniors)** | Valli Vinjamuri | Mansi Tarigoopula | Swathi Pulipati |
| **Solo Non-Classical Singing (Youth & Adults)** | Rama Prabhala | Deepthi Yellapragada | Naga Anjani Nandibhotla |
| **Instrumental** | Srinidhi Ayalasomayajula | Pranav Manikonda | Sriya Ayalasomayajula |
| **Monologue** | Sudha Sravanti Manikonda | Pranav Manikonda | Ramesh Pavani |
| **Solo Classical Dance (Juniors)** | Sai Modhrithi Vallabhaneni | Ishitha Inaganti | Saveena Boga, Srishti Satish |
| **Solo Classical Dance (Seniors)** | Sameera Boga | Arohi Dandawate | Amrutha Vadlamani |
| **Solo Classical Dance (Youth & Adults)** | Usha Sree Prathapa | | |
| **Solo Non-Classical Dance (Juniors)** | Janvi Irivichetty | Divija Gullapalli, Saveena Boga | Moukthika Mudigati |
| **Solo Non-Classical Dance (Seniors)** | Sri Tanishka | Laya Neelisetty | Amrutha Vadlamani |
| **Group Classical Dance** | Nritya Madhavi (Bho Shambo) | Sri Premanand Natyalaya | |
| **Group Non Classical Dance** | Nritya Madhavi (Om Namo Rudraya) | Nritya Madhavi (Mukunda Mukunda) | |
| **Group Non Classical Dance (Adults)** | Usha Sree Prathapa | | |

టాక్సీ దిగంగానే లగేజ్ దించుకుంటారు ఎవరైనా, కదా? కాని నేను ఇల్లు చూస్తూ టాక్సీ సంగతే మర్చిపోతాను.

ఒక్క సారి అలా తనివిదీరా మన ఇంటిని కళ్లారా చూసుకుని, గుండె నిండా ఊపిరి తీసుకుంటున్నప్పుడు ఎలా అనిపిస్తుందో తెలుసా నాన్నా? పోయిన ప్రాణం తిరిగి ఈ శరీరం లోకి బొట్టుబొట్టుగా వచ్చి చేరుతున్నట్టుంటుంది.

నాన్నా! ఇంక మాటలతో నా స్వప్న లోకాన్ని ఛిన్నాభిన్నం చేసుకోలేను. నేను నా గదిలోకెళ్ళి గోడలు చెప్పే ఊసులు వినాలి. బై." అంటూ నవ్వుతూ గదిలోకెళ్ళిపోయేది గౌతమి.

తలుపులు మూసుకున్న ఆ గది వైపు క్వశ్చన్ మార్క్ ముఖమేసి చూస్తున్న భర్త తో అనునయం గా అనేది వరలక్ష్మి – "ఏమండీ, నా మాట వినండి. దానికా మొగుడూ తప్పదు. కాపురమూ తప్పదు. ఎందుకు దాన్ని బాధపెడతారు? ఏదో నెట్టుకొస్తోంది. అలానే కానీయండి. మీరు దాన్ని గుచ్చి గుచ్చి అడగడం వల్ల దాని బాధని పెంచిన వాళ్లమౌతామే కానీ తీర్చిన వాళ్ళమౌతామా చెప్పండి? చూడండి. అది ఇక్కడున్న ఈ నాలుగు రోజులైనా, దాన్ని సుఖం గా వుంచి పంపుదాం. జీవితంలో అది ఓర్చుకోలేనంత పెద్ద కష్టమొస్తే చూస్తూ ఊరుకుంటామా? మనం లేమా? ఆదుకోమా? ఆ సంగతి అమ్మాయికి మాత్రం తెలీదనుకుంటున్నారా?

మీరూరకే దిగులు పడి, దాన్ని దిగులు పెట్టకండి. లేవండి. లేచి అదిగో చిక్కడపల్లి చౌరస్తాకెళ్ళి, బందరు మిఠాయి షాప్ లో పచ్చిమిరపకాయ బజ్జీలు వేడివేడిగా వేస్తాడు తీసుకురండి. అలానే బెల్లం జిలేబీ కూడా పట్రండి. అమ్మాయికిష్టం." – అంటూ ఆయన్ని ఆ మూడ్ లోంచి బయటకి తీసుకొస్తూ, పని పురమాయించింది. ఆయన వెంటనే కదిలే వెళ్ళేవాడు అక్కణ్ణించి.

గౌతమి ఎప్పుడొచ్చినా, ఇల్లు కళ కళలాడిపోయేది. ఇంటి కి చిన్న చిన్న రిపెయిర్స్ వుంటే వెంటనే చేయించేది. కార్పెంటర్ని పిలిపించి విరిగిన అలమారా రెక్కల్ని అతికించేది. ఎలెక్ట్రీషియన్ని పిలిపించి స్విచ్ బోర్డ్లు మార్పించేది. ప్లంబర్ తో వాటర్ మోటార్, లీకేజ్ నల్లా తలలు మార్పించేది. ప్రాంగణం లో కొత్త కొత్త మొక్కలు తీసుకొచ్చి, ఇంటా బయటా నాటేది.

ఇంటి గేటు, తలుపులూ, కిటికీలు ఎప్పుడూ వార్నిష్ తో మెరుస్తూ వుండాల్సిందే.

గేటు తీసుకుని లోపలకడుగుపెడితె చాలు .. నాప రాళ్ళ మీద తెల్లటి ముగ్గులు ఎంత కళనిచ్చేవో ఇంటికి. గడపలెప్పుడూ పసుపు రాసుకుని బొట్టు అద్దుకున్న ముత్తైదువుల్లా వుండేవి.

"నాన్నా, ఆబిడ్స్ కెళ్ళి కర్టెన్స్ కొనుక్కొస్తాను" అంటూ రయ్యన వెళ్ళేది. మర్నాటి కల్లా ఇల్లు రంగు రంగు పరదాలతో నూతనంగా కనుల విందు లా వుండేది.

అలా మైమరచి చూస్తున్న తన దగ్గరకొచ్చి చేయి పట్టుకుని "నాన్నా, ఇల్లెలా వుందిప్పుడు?" అంటూ నవ్వు తూ చిన్న పిల్లలా అడుగుతున్న కూతుర్ని చూస్తే కళ్ళెంట నీళ్ళు తిరిగేవి. అవి కనిపించనీకుండా, గబుక్కున కూతుర్ని దగ్గరికి తీసుకుని తలమీద ముద్దు పెట్టుకునేవాడు. 'బంగారు తల్లి చేతిలో ఇల్లు లక్ష్మీ గృహమైపోయిందమ్మా" అంటూ పొంగిపోయేవాడు.

ఆ రాత్రి – మెలకువ వచ్చి చూసిన ఆయనకి – కూతురు ఒక్కత్తే పెరట్లో కుర్చునుంటం చూసి భయంగా దగ్గరకెళ్లాడు. "ఏమిటమ్మా గౌతమీ? ఒంటరిగా కుర్చున్నావ్? నిద్ర రావట్లేదా?" అంటూ ఆమె పక్కనే కుర్చున్నాడు.

"లేదు నాన్నా. నిద్ర రావడం లేదు. ఈ వెన్నెట్లో .. ఈ మల్లె పంది రి కింద నే గడిపిన బాల్యం .. కలల కాలం అంతా నా కళ్ళ ల్లోకి పరచుకోమని చెప్పి వెళ్ళిపోయింది నిద్ర" అంటూ నవ్వేది తమాషాగా.

"నాన్నా. అందరాడపిల్లలకీ పుట్టిళ్ళు వుంటాయి కానీ నీలాటి మంచి నాన్నలు వుండరు" అంటూ తండ్రి భుజం మీద తల వాల్చుకుంటున్న కూతురి చెంపలు నిమిరి, "పిచ్చి తల్లివిరా. ఈ నాన్న నీకేమిచ్చాడని?.." ఇంకేదో అనబోయి ఆగిపోయేవాడు.

"ఈ ఇల్లిచ్చావు నాన్నా! హాయైన బాల్యాన్నిచ్చావు. ప్రేమని పంచావు. స్వేచ్ఛగా ఎదగనిచ్చావు. మనసు విసిగి వేసారినప్పుడల్లా ఇక్కడికి వచ్చి విశ్రాంతి తీసుకో అమ్మా అంటూ నాకు నీ ఇంట్లో ఇంత చోటిచ్చావ్ ! రగిలిపోయే మనసుతో వచ్చే నాకు – ఈ చల్లని ఆశ్రమంలో సేద తీర్చుకో నిస్తున్నావ్. తిరిగి నా ప్రయాణం కొన సాగించుకునే శక్తిని ప్రసాదిస్తున్నవ్ నాన్నా! మీ ప్రేమతో ఆదరణ తో నా ఆయుష్షుని పెంచుతున్న అమృత మూర్తులు మీరు. నాన్నా! .. నీ ఋణమెలా తీర్చుకోగలను?" గద్గమైన స్వరం తో అంది.

కూతురి మాటలకు ఆయన గుండె ఉప్పొంగిపోయింది.

గౌతమి ఇంకా చెబుతోంది – "నా అందమైన ఈ ఇల్లు .. నా గది .. కిటికీ తెరవగానే గుప్పుమనే నైట్ క్వీన్ గుభాళింపూ .. ఈ నిశ్శబ్ద మైన రాత్రి .. మంచం మీద పరచుకునే ఈ వెన్నెల దుప్పటి .. అమ్మ చేతి కాఫీ .. నీ ప్రేమ స్పర్శ .. ఇవే నా బలం నాన్నా. ఇవే నన్ను బ్రతికిస్తున్న జ్ఞాపకాలు. ఇక్కడికొస్తే జీవం వచ్చినట్టుంటుంది. ఎండిన మోడు కి చివుళ్ళు మొలకలెత్తుకున్నట్టు .. నా దారి నిండా రంగైన వసంతం విరగబూస్తున్నట్టు – ఊహలు కలుగుతాయి. ఆ ఆనందాలు నన్ను నిద్రపోనీయవు. అందుకే నాకు నిద్ర రావడం లేదు నాన్నా .." అంటూ ఉప్పొంగింది.

స్వప్నావస్థలో వున్నదానిలా – కూతురి మాటలు వింటూ ఆయన విషాదమైపోయేవాడు. ఎందుకంటే ఆ మర్నాడే గౌతమి ప్రయాణం. మళ్లా ఏ మూణ్నెల్లకో .. ఆర్నెల్లకో .. యేడాదికో.. వస్తుంది – నిస్సత్తువగా .. వొడిలిపోయిన తీగెలా. ఎడారి తిన్నెలా వస్తుంది. కానీ, వెళ్తూ మాత్రం వసంత ఋతువైపోతుంది. అదొక్కటే ఆయనకి మిగిలిన తృప్తి. భార్య చెప్పినట్టు, ఇంకేమివ్వగలడు? ఈ మాత్రం ఓదార్పు తప్ప.

ఆయన గాఢంగా నిట్టూర్చాడు.

★★★★★

ఎంత భరించలేని బాధలయినా .. అవి కొత్తలోనే మనుషుల్ని

# TFAS Diwali Celebrations—November 2018

## Sports Competitions Winners

### Volley Ball

**Winners: SAFE SETS**
Subbaraju Gadiraju (Captain)
Ganesh Pillarisetti (Vice Captain)
Sudhakar Bonie
Sandeep Ananthula
Vinodkumar Rachakunta
Haleem, Ramesh

**Finalists: EDISON WARRIORS**
Chandrasekharan Munuswamy
Ranjith Vangoor
Bala, Saravana, Hiran
Gouki, Mahesh
Amar Venkatesh

**Organizers**
Ramakrishna Seethala
Ranga Raju

### Tennis

**Kids**
**Winner**: Goteti
**Finalist**: Pradyumn Vishnubhotla

**Mens Singles**
**Winner**: Raghavan Sreenivas
**Finalist**: Raviprasad Athivilli

**Mens Doubles**
**Winner**:
Naren Bandaru & Madhu Talupur
**Finalist**:
Balaji Gopal & Satish Kumar

**Seniors Doubles**
**Winner**:
Naren Bandaru & Joseph Pudota
**Finalist**:
Ashok Pilly & Paleswara Tenneti

**Organizers**
Ramakrishna Seethala
Naren Bandaru

### Badminton

**Mens Singles**
**Winner**: Janakiraman Chandran
**Finalist**: Ezhilan Chakravarthy
**3rd Place**: Dasaratha Reddy

**Mens Doubles**
**Winner**:
Venkata Pavan KM Kotepalli &
Osama Abid
**Finalist**:
Nitin Kolekar & Ajit Mohpatra

**Organizers**
Ramakrishna Seethala
Sumit Anand

### Cricket

**Winners: NaMo9**
Nisarg (Captain)
Swaril (Vice Captain)
Dhruv, Ram
Harsha, Balakrishna
Uma, Ajit, Niket
Jay, Thejas
**Substitutes**:
Rohan, Pawan
Ravish, Mihir

**Finalists: Knights**
Ashwin
Srinivas D
Charan, Bharat
Uday, Deepak
Jaggu, Sandeep
Sandy, Venki
Raghu, Nikhil

**Organizers**
Sai Nanduri
Ramakrishna Seethala

బాధిస్తాయి, అలవాటయ్యాక, నొప్పేయడం మానేస్తుంది.

కూతురి విషయం కూడా అంతే అయిందేమో ఆ తండ్రికి. లేకపోతే ఇల్లు అమ్మేద్దామనుకున్నప్పుడు గౌతమి దృష్టిలోకే రాలేదెందుకూ? ఆమె విషాద కథ ఇంతైనా తలంపులో మెదల లేదంటే ఎంత పొరబాటు కదూ?

ఆమె ఇంతగా ప్రేమించిన ఆ ఇంటినీ, ఆమె కష్టాన్ని ఓదార్చి, తన ఒడి చేర్చుకున్న తల్లి నీడనీ ఆమూలాగ్రం పెరికేయాలనుకున్నాడే ? - ఎంత హృదయం మరచిన మనిషి అయిపోయాడు తను?

పుట్టింట్లో ఆ నాలు గు రోజుల బస కే — ఆ పిచ్చి తల్లి ఎంత కృతజ్ఞత చూపేదనీ? తన వంటి తండ్రి ఎవరికీ వుండరంటూ పొంగిపోయిన బిడ్డ కా .. తను ఇంత మోసం చేస్తున్నది?

ఊగాడే పసి పాపకి నడక వచ్చాక ఉయ్యాల తో పని ఉండకపోవచ్చు. కానీ అత్తారింటికి వెళ్ళిన ప్రతి ఆడపిల్లకి ఒక ఊయల వుండాలి. ఏ కలతలూ లేకుండా కాసేపైనా కంటినిండా నిద్రపోయే ఊయల వుండాలి. అమ్మ వొళ్ళో తలపెట్టుకుని పసి పాపలా నిద్రపోయే ఒక చల్లని అమ్మ ఒడి ఎప్పటికీ కావాలి. పెళ్లయిన ఏ ఆడపిల్లకైనా అలాటి చల్లని స్వర్గం లాటి ఇల్లు ఒకటే - అమ్మగారిల్లు.

సీతమ్మ వారి కష్టాలను సైతం మరిపించే భూదేవి లాటి ఆ అమ్మ పేరే అమ్మగారిల్లు.

ఇదంతా ఎలా మరచిపోయాడు తను?

"ఏమిటీ విచారం గా ఉన్నారు?" - భర్త చేయిమీద చేయేసి మెల్లగా అడిగింది వరలక్ష్మి.

"మొన్న గౌతమి ఫోన్ చేసింది లక్ష్మీ"

" ఏమంది?"

"దిగులుగా వుంది నాన్నా అంది .." అంటూ గొంతు బొంగురుపోతే, తమాయించుకుని చెప్పాడు." ఇంటికెళ్ళమ్మా .. నాలుగు రోజులుండి వెళ్ళు .. తాళం చెవులు అంకుల్ దగ్గరున్నాయని చెప్పాను. ఏమందో తెలుసా?"

ఏమంది అన్నట్టు చూసింది.

"మీరు లేని ఆ ఇల్లు నాకు 'నా ఇల్లేలా' అవుతుంది నాన్నా? అది ఉత్తి గోడల గూడు తప్పితే .." అని అంది లక్ష్మి .. నా గుండె తరుక్కుపోయింది ఆ మాటలు విన్నాక.

భర్త చెబుతుంది వింటూ పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ కళ్ళు తుడుచుకుంది ఆవిడ.

ఉబుకుతున్న తన ఆవేదన కి వంతెన వేస్తూ చెప్పాడు భార్యతో. "లక్ష్మీ, నేను ఇల్లమ్మే నిర్ణయాన్ని మార్చుకున్నాను. నేను బ్రతికున్నంత వరకు ఆ ఇంట్లో నే వుంటాను. నా తర్వాత .. నువ్వు కూడా ఆ ఇల్లు అమ్మడానికి వీల్లేదు. ఆ ఇల్లు మనది కాదు. పిల్లలదీ కాదు. కడ దాకా అమ్మాయి కి అమ్మ గారిల్లు" స్థిరం గా చెప్పాడు.

"అలానే నండి. మరి అబ్బాయికేమని చెబుదాం?" అని అడుగుతున్న భార్యకి సమాధానం చెప్పకుండా సెల్ తీసుకుని గబగబా నెంబర్లు నొక్కాడు.

అవతల ఫోన్ లిఫ్ట్ చేసి 'హలో నాన్నా' అంటోంది

"బంగారూ" పిలిచాడు ప్రేమగా. "చెప్పండి నాన్నా.. ఎలా వున్నారు?" అని ఆత్రంగా అడుగుతున్న కూతురితో "ఎలా వున్నారు కాదు, ఎప్పుడొస్తున్నారు అని అడుగు" అన్నాడు ఉత్సాహం గా.

"వస్తున్నారా? ఎప్పుడు?"

"వచ్చే వారమే తల్లీ .." అని తండ్రి చెప్పగానే "అవునా! మీరు వెళ్ళి నాలుగు నెల్లైంది నాన్నా ఇల్లెలా వుందో ఏమో, నేను వెళ్ళి క్లీన్ చేయించాక వెళ్ళండి" అంది.

"వస్తాం కానీ వెళ్లమమ్మా" కూల్ గా చెప్పాడు.

అర్థం కాలేదు ఆమెకి"అంటే ?" అంది.

ఇల్లు అమ్మడం లేదమ్మా. మేమిద్దరం ఆ ఇంట్లోనే వుండాలని నిర్ణయించుకున్నాం. మేడ మీద ఒక గది వేసి, మన డ్రైవర్ కుటుంబానికి ఇద్దామని డిసైడయ్యాం. వాడికి సాయం చేసిన్నట్టు వుంటుందీ మాకు తోడూ దొరుకుతుంది.

కానీ ఈ ముసలి వాళ్లని చూడ్డానికి నువ్వు ప్రతి నెలా రావాలమ్మా మరి" అని అంటున్న తండ్రి మాటలకు .. ఆమె కి దుఃఖం ఆగలేదు. ముందు వెక్కెక్కి పడ్డ హృదయం ఆ పిదప మెల్ల మెల్ల గా నవ్వ సాగింది. గోదారి గల గలమన్నట్టు వినిపించిందా నవ్వు ఆయనకు. మధుర సంగీతం వింటున్న వాడిలా మౌనమైపోయాడు ఆ తండ్రి. పట్టలేని ఆనందం కను కొనలలో కన్నీరై నిండింది.

ఆయన ఎక్కువ ఉద్వేగానికి లోను కాకుండా, అనునయంగా ఆయన భుజం మీద చేయిసి నిలబడింది వరలక్ష్మి

అమ్మగారిల్లు కళకళలాడుతోంది ఇప్పుడు. గోదావరి వెన్నెలై విరిసిన కాంతిలా వుంది.

★★★★★★

**బద్ధకపు వలలో భవిష్యత్ చితుకు,**
**ఆనందము చిత్తు**

చిక్కుకున్నావా బద్ధకపు వలలో
కొని తెచ్చుకున్న సమస్యల వలయమే
ముందు ముందు బ్రతుకు విషవలయమే

నియమాల నీడలో బ్రతుకుతున్నావా
వెలకట్టలేని కట్టలు తెంచుకునే ఆనందమే
ముందు ముందు జీవనము రంగు రంగుల పూల వనమే

**– విసు**







**FOR ALL YOUR REAL ESTATE NEEDS RESIDENTIAL/COMMERCIAL**

**WE ARE HERE TO HELP YOU**

**REALTY MARK PLATINUM**

**1430 OAK TREE ROAD, ISELIN, NJ 08830**

**732-515-2997/732-208-4389**

**WE OFFER VARIOUS PLANS WHEN YOU**

**BUY OR SELL YOUR HOME**


**PLEASE CONTACT US 732-515-2997/732-208-4389**

# వేమూరి రామనాథం – తెలుగు జ్యోతి - 'మెఱపులు'

– శ్రీమతి భారతి భావరాజ

తెలుగు కళాసమితి/TFAS – సభ్యులు, తెలుగుజ్యోతికి 25 సంవత్సరాల పైన తమ రచనలతో ప్రోత్సహించిన శ్రీ వేమూరి రామనాథం గారు జనవరి 2, 2019 తేదిన బర్మింగ్ హామ్, అలబామా, USA లో పరమపదించారు.

శ్రీ రామనాథం గారు November 1, 1920 లో జన్మించారు. స్వగ్రామం చల్లపల్లి. ఉన్నత విద్యాభ్యాసం ఆంధ్రా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ బిజినెస్ మానేజ్మెంట్ శాఖకి డీన్ గా సుమారు ఇరవై ఏళ్ళు. UNDP లో ఇంటర్ రీజనల్ నెట్ వర్క్ కో – ఆర్డినేటర్ గా సుమారు ఇరవై య్యేళ్ళ పని చేశారు. సాహిత్యరంగంలో విశేష కృషిచేసి 'స్వాతంత్ర్య సిద్ది' , 'రామాయణ స్మృతులు' వంటి అనేక పుస్తకాలను ప్రచురించారు.



### Telugu Publications:

**నాటకములు:** బిచ్చగత్తె, చందల, రాజర్షి;

**కథలు:** ఉగాది రాత్రి;

**నవలలు:** కమల, తల్లి–పిల్ల;

**పద్య(గేయ) నాటకములు:** సంయుక్త, నాగార్జున కొండ;

**వ్యాసములు:** సౌందర్య సమీక్ష, మెఱపులు (150 articles published in Telugu Jyothi)

**విశ్వవిద్యాలయ సంబంధమైన దీర్ఘ రచన:** నేను - ఆంధ్ర విశ్వవిద్యాలయము

**పద్యకావ్యములు:** చంద్రరేఖ, చంద్రిక, సన్నుతి, కాదంబిని, విరిసరులు, స్వాతంత్ర్య సిద్ధి, రామాయణ స్మృతులు, నందనము, కృష్ణా

**English Poems:** Nine Eleven

పైన చెప్పినవి వేమూరివారి రచనలు కొన్ని మాత్రమే. తెలుగు కళాసమితి జనవరి 1984 నుండి ప్రచురిస్తున్న తెలుగు జ్యోతిలో వేమూరి రామనాథం గారు తరచు పద్యాలు, కవితలు, వ్యాసాలు వ్రాసేవారు. '**మెఱపులు**' శీర్షికతో మార్చి 1994 నుండి మే–జూన్ 2013 వరకు, అనగా సుమారు 20 సంవత్సరాలపాటు రామనాథం గారు ప్రతి సంచికకి సారస్వత, సంస్కృతి, లౌకిక, ఆధ్యాత్మిక, సాంఘిక, దైవచింతన మొదలైన అంశాలపై వ్యాసాలు మనకందించారు. అసలు 'మెఱపులు' అనే పేరు శీర్షికగా ఎందుకు ఎంచుకున్నారో రామనాథం గారు ఈవిధంగా విశదీకరించారు.

వారి అలోచనలకి, మెఱపులకి సంబంధం వున్నదంటారు. మెఱపు తటాలున వస్తుంది. మాయమవుతుంది. అది మాయమయ్యేలోపున శబ్ద బద్ధం చేస్తున్నాను. ఒక మెఱపుకు మరొక మెఱపుకు సంబంధం లేదు, కథ లోని పుటలకున్నట్లు. ప్రతిది మెఱపు. అదొక్కటే వాటి సాదృశ్యం. పృథ్వికి జీవనం కలిగించే జీవనాలకు నాందిగా తళుక్కుమనటమే వాటికిగల సామాన్యత" అన్నారు.

ఎన్నో 'మెఱపులు' తెలుగుజ్యోతి ద్వారా మనకందించిన రామనాథం గారి రచనా వైవిధ్యం గురించి చదవాలంటే జనవరి -ఫిబ్రవరి 2008 నుండి మే-జూన్ 2013 వరకు www.telugujyothi.com లో మీకు 'మెఱపులు' అందుబాటులో వున్నాయి. ఆముందు 'మెఱపులు' కొందరు సభ్యుల వద్ద నున్న తెలుగుజ్యోతి కాపీలలో దొరుకుతాయి. ఒక వ్యాసం మచ్చుకి మీకోసం తిరిగి ప్రచురిస్తున్నాం. చదివి ఆనందించండి.

శ్రీ రామనాథం గారు సుమారు 140 'మెఱపులు' వ్యాసాలు తెలుగు జ్యోతికి ప్రచురణకి పంపారు. చేతితో వ్రాసిన 'మెఱపులు' వ్యాసాలని నేను 1994 – 2004 వరకు, శ్రీమతి కాశీనాధుని రాధ 2005 – 2013 వరకు కంప్యూటర్లో టైప్ చేసి తెలుగు జ్యోతి ప్రచురణకి అందించాము. ఆ అవకాశం లభించడం మాకు చాలా సంతోషం, గర్వ కారణంగా భావిస్తాము.

# మెఱుపులు : గోళ – ఉష్ణోగ్రత – ఆర్థికములు

– వేమూరి వేంకటరామనాథం

"మాతృద్రోహం" అన్న శీర్షికతో "తెలుగుజ్యోతి" వెనుకటి సంచికలో భూగోళంలో సంభవిస్తున్న ఉష్ణోగ్రతను గుఱించి వ్రాశాను. దాని వలన మానవునికి కలిగే ఆపదను సూచించాను. అది అరికట్టవలెనంటే మనం అవలంబించవలసిన విధానాలను గుఱించిన ఆర్థిక విశేషాలను కొన్నింటిని ఈ వ్యాసంలో తెలియ జేస్తాను. ఈ విధానాలకు చెందిన ఆర్థిక సంఖ్యలలో రెండు సూచిస్తాను, ఈ సమస్య యొక్క క్లిష్టతను విశదీకరించటానికి.

ఇటీవలి ఒక యునైటెడ్ నేషన్స్ నివేదిక ప్రకారం పరిశుభ్రమైన శక్తి (energy) కొఱకు రాబోయే రెండు దశాబ్దాలలో - శతాబ్దాలలో కాదు - ౨౦ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరం అవుతాయి. వలసిన జాగ్రత్కార్యక్రమాలకు వాయిదా వేయుట వలన క్రమక్రమంగా తప్పని సరి అయ్యే వ్యయములు మఱింతగా పెరుగుతాయి అని, ఈ శతాబ్దం మధ్య నుండి సంభవించే ప్రకృతి - అశ్రేయస్సును తగ్గించటానికి నేడే సుమారు ౭౦౦ బిలియన్ డాలర్లు వెచ్చించ వలసి ఉంటుందని "శీతోష్ణస్థితి పరిణామాల ఆర్థికముల"ను చర్చించిన ఒక బ్రిటిష్ సంఘం - స్టెర్న్ (stern) పరిశీలన - సూచించింది. అబ్బో, యింత మొత్తమే, ఎలా, ఎక్కడ నుంచి వస్తుంది, ఎవరికి సాధ్యం, ఎవరికి అసాధ్యం, అన్న ప్రశ్నలు వెంటనే రేగుతాయి. వీటి కాఠిన్యం వలన అసలు ప్రశ్న కొంత వెనుకపడుతున్నది.

ఉష్ణోగ్రత వలన కలిగే దుష్ఫలితాలలో ఒక ప్రధాన అంశం ఏమనగా, ప్రపంచంలో చాల దేశాలలో ప్రస్తుతం అమలులో ఉన్న బీదరికం నిర్మూలన ప్రయత్నాలలో దారుణమైన అంతరాయం కలుగుతుంది. అంతేకాక పేదవారి పోషణలోను, ఆరోగ్యంలోను, విద్యా - అవకాశాలలోను నీరసస్థితి ఇనుమడిస్తుంది. ఇది ౨౦౦౭ లో యు.యన్.డి.పి. (U.N.D.P.) వారి హ్యూమన్ డెవలప్‌మెంటు రెపోర్ట్‌లో (Human Development Report) తెలియజేయబడిన ఒక సమాపన వాక్యం. అందులోని తర్కం అతి నిశితంగాఉంది. ఈ ఉష్ణోగ్రతను కల్పించటంలో అంతగా పాలు లేని బీద ప్రజపై దాని దుష్ఫలితాల బాధ అధికంగా కేంద్రీకరింపబడుతుంది, అని కూడ ఆ నివేదికలో ఉన్నది.

అంతేకాదు. వాతావరణ పరిణామాలను ఎదుర్కొనే శక్తి వివిధదేశాలలో అసమానంగా ఉండటం వలన అభివృద్ధి చెందిన దేశాలకు అభివృద్ధిచెందనున్న దేశాలకు మధ్య వ్యత్యాసాలు పెంపొందు తున్నాయి. ఈ నివేదిక పేదతనం ఎక్కువగా ఉన్న ౨.౬ బిలియను ప్రజలను గూర్చి చర్చిస్తూ వారి ప్రత్యేక బాధలను ఇలా విపులీకరించింది.

(i) వ్యవసాయము - వేడిమిపెరిగి, వానలు సరిగా కురియక దెబ్బతింటుంది. ఈ కారణంగా ఇప్పటికే పేదరికంలో మ్రగ్గుతున్న సబ్ - సహారా (sub-sahara) ప్రాంతాలు - ఆఫ్రికాలో - తమ ఉత్పత్తి శక్తిని ౨౬%గా కోల్పోతాయి. ఇక్కడి ప్రజలు ౬౦౦ మిలియన్లు.

(ii) మంచు పర్వతం ముద్దలు (glaciers) కరగిపోవటం వల్ల, వర్షపాత విధానంలో మార్పులు రావటం వల్ల, దక్షిణఆసియా ఉత్తర చైనా ప్రాంతాలు నీటి సౌకర్యంలో క్షీణతనెదుర్కొంటాయి: సుమారు ౧.౮ బిలియన్ జనులు.

(iii) వరదల వలన, తుఫానుల వలన, తీరప్రాంతప్రజ, పల్లం నేలలపై నివసించే ప్రజ తమ ఉనికిలో బాధచెందుతారు: ౭౦ మిలియన్లు బంగ్లాదేశ్ లోను, ౨౨మిలియన్లు వియట్నాం లోను, ఆరు మిలియన్లు ఈజిప్టులోను, మిగత స్థలాలన్ని కలిసి ౩౩౨ మిలియన్లు ఈ కష్టాలకు పాలవుతారు.

(iv)ఆరోగ్యం హానికి లోనయ్యే ప్రజ-ముఖ్యంగా మలేరియాకు - ౪౦౦ మిలియన్లు ఉండవచ్చును.

ఇంత విపరీత పరిస్థితులకు లోనైన "భూమి"ని సంరక్షించటానికి వలసిన వ్యయములు అధికస్థాయిలో ఉండటం సహజం. వీటికి కర్తలు సాధారణంగా ప్రభుత్వాలే అయి యుంటాయి. ఏ ప్రైవేటు పారిశ్రామికుడు ప్రపంచం మొత్తానికి సంభవించే వాతావరణ క్లిష్టతను అరికట్టే వ్యయములు తన సంస్థ ముఖంగా చేయడు. పైగా వలసిన వ్యయాలు, వాటి మొత్తం లెక్క, అతని శక్తికి మించినవిగా ఉంటాయి. అందువలన ఈ బృహత్కార్యం ప్రభుత్వం యజమాన్యాన జరుగవలసి యుంటుంది. కాని డబ్బుకు ఇప్పటికే దేవుళ్ళాడుతున్న ప్రభుత్వాలు - అమెరికా లోనైనా సరే - ఈ విపరీత మైన పెట్టుబడులకుముందు రావలసి యుంటే, వాటికి ఏదో విధంగా ధనికుల నుండి సాయం కావలసి యుంటుంది. అనగా ఈ వ్యయాల కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన పన్నులు వసూలు చేయవలసి యుంటుంది - ముఖ్యంగా విద్యుత్తు కోసమైన బొగ్గు ఉపయోగం మీద. అంతేకాక, అంతర్జాతీయంగా వలసిన ఉష్ణనిరోధక మూలనిధులలో ఎక్కువ భాగం అభివృద్ధి చెంది యున్న దేశాలు భరించవలసి యుంటుంది. రెండు సులభ కారణాలు: వాటికి క్రమంగా అనర్థాలు నిరోధింపబడిన వాతావరణంలో ఉత్పత్తి సౌలభ్యం ఎక్కువ అవుతుంది; అంతకన్న వాస్తవ తరమైన కారణం ఏమంటే, వారు తప్ప మిగత దేశాలవారు ఈ నూతన వ్యయపథకాలను స్వయంగా అవలబించే శక్తి కల్గియుండదు గదా. ౧౯౪౦ నుండి "కియోటో" (kyoto) ఒప్పందం ప్రకారం బొగ్గు పారిశ్రామిక - ఉపయోగం ౫% తగ్గించ వలెనన్న షరతునే అభివృద్ధి చెందియున్న దేశాలు ఆచరణలో పెట్టలేక పోయినారు. ఫలితం ఏమంటే అనుదినం వారు భరించవలసిన శీతోష్ణవ్యయాల మొత్తం పైకి విజృంభిస్తోంది. తమకెందుకని నిర్లక్ష్యం చేస్తే, తుదిని తమకు ఎగ్గు తప్పదు, కొన్ని

బీదదేశాలకు ఇంకా ఇక్కట్టు కలిగినట్లు ఉన్నా!

ఆర్థిక కోణం నుండి, ఈ సమస్య నెదుర్కొనటంలో, నాలుగు ముఖ్యధ్యేయాలున్నాయి.

ఒకటి, వాతావరణ సంరక్షణ కార్యకలాపం మీద అభివృద్ధి చెందియున్న దేశాలు ఏటేట కొంతమొత్తం కేటాయించవలసి యుంటుంది. యు.యన్.డి.పి. నివేదిక సూచన ప్రకారం, ఇది సాలీనా సుమారు ౮౬ బిలియన్ డాలర్లు - "కనీసం" ఇది వారి జి.డి.పి. (GDP) లో ౦.౨% ఉంటుంది.

రెండు, బీదరికాన్ని ఎదుర్కొనే పథకాలలో వాతావరణ కార్యక్రమాలను తగురీతిని జొనుపవలసి యుంటుంది.

మూడు, యు.యన్.డి.పి. నివేదిక సూచన ప్రకారం, "క్లైమేట్ ఛేంజి మిటిగేషన్ ఫెసిలిటీ" (climate, change, mitigation, facility) ఒకటి ఆవిష్కరించి, అందు నుండి ఏడాదికి ౨౫ - ౫౦ బిలియన్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాలలో (developing countries). తక్కువ - బొగ్గుతో శక్తి ఉదవించే పెట్టుబడులను సాధ్యం చేయవలసియుంటుంది. (low-carbon energy investments) ఈ విధమైన శక్తి - ఉత్పాదన కార్యక్రమాలు అవసరం కాని, ఆదేశాలకు వాటికిగాను వలసిన పెట్టుబడి ద్రవ్యాలు ఉండవు కాబట్టి ఆలోటు తీర్చవలసిన బాధ్యత అభివృద్ధి చెందిన (developed) దేశాలపైన చాల వఱకు ఉంటుంది. ఏలననగా, ఎవరేవిధంగా తలపోసినా, వాతావరణ దృష్ట్యా ప్రపంచ మంతా ఒకటే గోళం, అందులో కొన్నిదేశాలు భాగ్యవంతములైనా, కొన్ని బీదపరిస్థితులలో ఉన్నా ఆర్థిక శక్తి లోపించి వాతావరణ పరిణామాలలో అనర్థాలు అనుభవించ వలసిన దేశాలను మిగత దేశాలు విశాల - ఆర్థిక స్పృహతో సాయం చేయాలి. ఈ విధంగా మానవతా ధ్యేయం ఏకొంతగానైనా ప్రపంచజీవనసరణిలో ప్రతిష్ఠింపబడుతుంది.

నాలుగు, మనకీనాడే ఆర్థిక ప్రతిఫలం దాని పెట్టుబడుల పైన, వ్యయములపైన ధ్యాస ఎందుకు, ముందు కాలంలో వారి అవసరాలు వారే తీర్చుకుంటారు, అన్న హ్రస్వదృష్టి హితకరము కాదన్న ప్రధాన - ఆర్థికసూత్రం ఈ వాతావరణ రంగంలో చక్కగా విదితమవుతుంది. ఈ వాతావరణ హైన్యము (degradation) ఏ కొక్క దేశానికి మాత్రమే సంబంధించిన బాధ కాదు. ముందు వెనుకలుగా, హెచ్చుతగ్గులుగా అన్నిదేశాలు ఈ విపత్తుకులోనవు-తాయి. ఆర్థిక సౌభాగ్యంలో విదేశాలకు వ్యాపారరీత్యా - ఎగుమతి దిగుమతులలో - ఎంత స్థానం ఉన్నదో, అలాగే వాతావరణ రీత్యా ఒక దేశానికి మఱొక దేశానికి అంతస్సంబంధాలున్నాయి; నిజానికి అంత కన్న నిశ్చయంగా. (ఒక దేశపు ఎగుమతులు మరొక దేశానికి లేక ఒక దేశపు దిగుమతులు మఱొక దేశము నుండి, ఆపి వేయవచ్చుకాని, ఒక దేశపు వాతావరణ పరిణామాలను మఱొక దేశం బహిష్కరించ లేదు! ప్రపంచంలోని అన్ని దేశాలు ఒక ఆరోగ్యవంతమైన దేహంలోని వివిధ - అంగములన్న మౌలిక సత్యం వాతావరణరంగంలో స్పష్టంగా విదితమవుతుంది. ఇది లెక్క చేయని నాడు, కాలు అవిటి అయినా చేయి ఎగురుతున్నది గదా అని సంబరపడినట్లు ఉంటుంది.

వాతావరణ సంరక్షణ కోసం చేయవలసిన ప్రస్తుత వ్యయములు, పెట్టుబడులు దీర్ఘ దృష్టితో అవలోకించి అమలులో పెట్టాలి. లేదా, ఏళ్ళు దొర్లిన కొలది, నివారించ వలసిన అనర్థాలు కొండలంత యెత్తున పేరుకుంటాయి, అప్పుడు వాటిని తొలగించు కొనటానికి - శక్యమయితే - వలసిన పెట్టుబడులు హిమాలయ పర్వతాగ్రాలను తాకుతాయి.

(Published in Telugu Jyothi -Nov/Dec 2008).



# సంక్రాంతి  – చంగల్వ

వచ్చింది వచ్చింది సంక్రాంతి
చీకటిని తొలగించు నవకాంతి

ఏడు రంగుల రథములో ఉంది సంగతి
ముందు తరాలకు కలిగించు విభ్రాంతి

విజ్ఞాన ప్రగతిలో జీవన స్రవంతి
మరిచాడు మానవుడు తన శాంతి

ముందడుగు వేశాననే భ్రాంతి
తొలగించుకోవయ్య మందమతి

పేర్చకయ్యా నీవే నీ చితి
పెంచవయ్యా చావులేని ప్రకృతి

చెట్టు పుట్ట పిట్టలే జీవనగతి
ఇవ్వవయ్యా కాస్త నీదైన స్థితి

చెందవయ్యా అర్ఘ్య ప్రధానానికై ఆర్తి
ఆదిత్యుడిస్తాడు ఎనలేని కీర్తి


---


Allstate.
You're in good hands.

**Venkat Malladi**
Agency Owner
Astute Financial Services, LLC

**Allstate Insurance Company**
123 Morris Street
Morristown, NJ 07960


Office 9736319700
Cell 7322667983
Fax 9735389022
venkatmalladi@allstate.com
www.allstate.com/venkatmalladi



**Your trusted**
**Allstate advisor**

# సినీ ప్రహేళిక

దర్శిపూడి ఉష




| | |
|---|---|
| 1 అడ్డం | నవరస నట సార్వభౌమ నట చరిత్ర |
| 3 అడ్డం | చిరంజీవి తొలినాళ్ళలోని చిత్రం, సంతకు పర్యాయ పదం |
| 5 అడ్డం | నీలకంఠ వారి చిత్రం |
| 6 అడ్డం | త్రివిక్రం, మహేష్ బాబుల అద్భుతం |
| 1 నిలువు | దాసరి మొదటి చిత్రం |
| 2 నిలువు | మోహన్ బాబు మరియు శంకర్ ల కలయిక తో వచ్చిన చిత్రం |
| 4 నిలువు | విశ్వ సుందరితో నాగార్జున చిత్రం |

**ఈ సినీ ప్రహేళికను పూర్తి చేసి పంపించండి. $25 బహుమతి పొందండి.**

**పూర్తి చేసి** editor@telugujyothi.com **కు** email **ద్వారా పంపించండి.**

**పూర్తి చేసి పంపడానికి చివరి తేదీ** March 1, 2019

ఒకరి కంటే ఎక్కువ సమాధానాలు పంపిస్తే లాటరీ పద్ధతి ద్వారా బహుమతి గ్రహీతను ఎంపిక చేస్తాము. సమాధానాలు, బహుమతి గ్రహీత పేరు ఉగాది సంచికలో ప్రచురించబడుతాయి. తెలుగు కళా సమితి (T F A S) కార్యవర్గం సభ్యులూ తెలుగు జ్యోతి సంపాదక సమితి సభ్యులూ వారి వారి కుటుంబ సభ్యులూ బహుమతులకి అర్హులు కారు.

## తెలుగు కళా సమితి దీపావళి సంబరాలు : చిత్ర మాలిక

















# ఆధునిక సమాజం మరుగునపడ్డ కళలు - హరికథలు

## (రచయిత – చంగల్వ)

భగవంతుడి కధలను సంగీత సాహిత్యాలతో మేళవించి ప్రదర్శించే కళని "హరికధ" అంటారు. భగవంతునియందు భక్తిని రక్తి కట్టించడము ఈ కథ యొక్క ముఖ్య ఉద్దేశ్యము. హరి అంటే విష్ణువు. ఈ కధలు విష్ణుకధల పరంపరతో ప్రారంభము ఐనప్పటికీ ఇటీవల కాలములో అన్ని భగవత్కధలనూ గానము చేస్తున్నారు. చాలా ప్రాంతాలలో అన్ని పర్వదినములలో, దేవాలయ ప్రాంగణములో హరికధని ప్రదర్శిస్తారు.



హరికధని పూర్వము ఒకే వ్యక్తి వాచికం చెప్తూ అన్ని పాత్రలనూ అభినయిస్తూ మూడు గంటలసేపు కధని రక్తి కట్టించేవారు. కాలక్రమేణా, పక్కన పాటలు పాడేవాళ్ళతో, ఒకటి రెండు గంటలు చెయ్యడం మొదలుపెట్టారు. హరిదాసులు అంటే హరికధని చెప్పేవారు కొందరు ఇంటింటికి తిరిగి పాడేవారు. ముఖ్యంగా ధనుర్మాసములో అంటే సంక్రాంతికి ముందు వచ్చే మాసంలో హరిదాసులు వీధులలో కనిపించేవారు.

ఆంధ్ర, కర్ణాటక గ్రామాలలో ఇప్పుడు కూడ హరిదాసులను చూడవచ్చు. కధకులు నారదుని వేషధారణలో చిరుతలు పట్టుకుని కాలికి, గజ్జెలు కట్టుకుని, పంచెకట్టుతో మెడలో పూలమాలతో కనిపిస్తారు. లవకుశులు అంటే శ్రీరాముని పుత్రులు కూడా హరికధ గానం చేసినట్టు మనము విన్నాము. శిర్డి సాయి కధలో కూడ దాసుగణు అనే భక్తుడు హరికధా గానము చేసినట్టు వివరించారు.

తెలుగువారికి, హరికధ అనగానే అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గారు గుర్తుకు వస్తారు. వారు ప్రముఖ హరికధా విద్వాంసులు. ఆయనకు హరికధా పితామహ అని బిరుదు కూద వుండేది. పురందరదాసు, కనకదాసు 12వ శతాబ్దంలోనే కన్నడ భాషలో హరికధలు చెప్పేవారు. ఈ మధ్య కాలములో గురురాజు నాయుడు కన్నడ భాషా కధకులుగా పేరుచెందారు. ఆడవారు కూడ కధకులుగా ఉండడము ఒక విశేషం. సరస్వతీబాయి గారు మొదటి మహిళా కధకులు.

సినిమా, నాటకం, టి.వి. లేని కాలములో గ్రామాలలో ఈ హరికధలు బాగా ప్రాచుర్యములో ఉండేవి. ఈ కధలవలన మన సంస్కృతి, సాంప్రదాయలు కూడ అందరికీ తెలియబడేవి. సమాజంలో కలిగే అన్ని మార్పులతో పాటు ఈ కళ కుడా క్రమేణ అంతరించిపోతున్నది. ఈనాడు ఎవ్వరికీ హరికధ చెప్పే లేక వినే ఓపిక లేదు. టి.వి. లో వేసినా కూడా హరికధని చెప్పే వారి బంధువులు లేకపొతె ఆర్గనైజర్స్ మాత్రమే చూస్తున్నారు.

ఐతే ఈనాడు ఒక గొప్ప విశేషం ఏమిటంటే, న్యూజెర్సీ నగరంలో శ్రీమతి వీణామోహన్ గారు హరికధలు చెప్పడం. ఆవిడ కన్నడ భాషా కధకులు ఐనప్పటికి ఈ కళని అభివృద్ధి చెయ్యాలనే ఆకాంక్షతో ఆంగ్లములో ప్రదర్శిస్తున్నారు. సుమారుగా 6 సంవత్సరాలనుండి న్యూజెర్సీలో మొదలుపెట్టి అన్ని అమెరికా రాష్ట్రాలలో ప్రదర్శనలు చేస్తున్నారు. వారు అనేక కధలను ముఖ్యముగా ఆండాళ్ కళ్యాణం, పార్వతీ కళ్యాణం, పురందరదాస, గజేంద్రమోక్షం, మాయాబజారు ప్రదర్శించారు. శ్రీరామనవమికి సీతాకల్యాణం చాలా ఆసక్తికరంగ ప్రదర్శించారు.

మన తెలుగు సభ్యులందరమూ తప్పకుండా ఈ హరికధలను విని ఆనందించి తెలుగులో కూడా ముందు ముందు ఈ కళను అభివృద్ధి చేస్తే అంతరిస్తున్న కళలని ఆదరించిన వాళ్ళమవుతాము.



# తెలుగు కళా సమితి దీపావళి సంబరాలు : చిత్ర మాలిక
























# మాట్లాడ్డానికో మనిషి కావాలి...!

## జడా సుబ్బా రావు

భావాల్ని పంచుకోవడానికో
బాధల్ని దించుకోవడానికో
మనిషి సృష్టించుకున్న
ఓదార్పు కోట... మాట...!
మాటంటే... భావాల ప్రవాహం...!
మాటంటే... అనుభవాల సారాంశం...!
నలుగురు కూర్చుంటే
ఎన్నెన్ని మాటల ఊటలో ఒకప్పుడు...!
ఎదురెదురుగా వున్నా
ఎవరో తెలియనట్లు... ఏమీ కానట్లు...
నోటిని చేతికప్పగించి
చిత్తరువులా చిత్రం చూడ్డం ఫ్యాషన్ ఇప్పుడు...!
పేగులు మెడకు చుట్టుకుని పుట్టిన పిల్లాడిలా
ప్రతివాడి చెవిలోనూ
అదోరకం అయోమయపు ప్రపంచం!?!
సాధించిన ప్రగతికి గుర్తుగా
రాబోయే కాలమంతా రోబోల మయమే...!
ఇక మాటతో పనేముంది
మనిషితో అవసరమేముంది
సాంకేతిక పరిజ్ఞానం వటవృక్షంలా ఎదిగి
మనిషితనాన్ని మాయంచేసింది...!
సృష్టించుకున్న మాటలన్నిటినీ
మౌనపు మూటలుగా మార్చి మూలకు విసిరేసింది....!
పట్టుమని పదిమాటలు మాట్లాడితే
పంచప్రాణాలు కుంచించుకుపోతాయి....!
నవనాడులూ బిగించుకుపోతాయి...!
ఇంటర్నెట్లోనే ఇల్లూ వాకిలి
అరచేతిలోనే ఆకాశమంత విజ్ఞానం
గడప దాటకుండానే కావలసిన సేవలు
ఇంటి ముంగిట్లోకే అంతులేని సపర్యలు
జీవితం యాంత్రికంగానే... ఎవరూ లేకుండానే...
భుజాన బాధ్యతల బరువులతో
శ్మశాన నిశ్శబ్దంలా గడిచిపోయింది...!
అలసిన దేహానికి కాసేపు విశ్రాంతి
ఎరిగిన మనుషులతో కాసేపు మాటామంతి
నాకొక మనిషి కావాలి
ఇప్పుడు నాకొక మనిషికావాలి...
గుప్పెడు మాటల్ని వెదజల్లి
గుండెబరువును దించుకోవాలి...!
మౌనాన్ని బద్దలు చేసే
మాటల కోటల్ని సృష్టించుకోవాలి...!
మనిషితనంలో దాగున్న
మమతల మాధుర్యాన్ని పంచుకోవాలి...!

---

**TFAS Diwali Celebrations - Nov 2018 : Audience**



## TFAS & DTA Sangeetha Vibhavari Accounts

June 24, 2018

| Expenses | | Income | |
|---|---|---|---|
| Venue | $2030 | Donations & Sponsorships | $3,300 |
| Artists Expenses | $778 | | |
| Misc. Expenses | $165 | | |
| Photography | $300 | | |
| **Total Expenses** | **$3273** | **Total Income** | **$3,300** |

**Net Profit: $27**

## TFAS Summer Picnic Accounts

August 19, 2018

| Expenses | | Income | |
|---|---|---|---|
| Park Rental | $1,263 | Donations | $1,137 |
| Food Expenses | $947 | Vendors/Stalls | $250 |
| Misc. Expenses | $189 | Raffle | $203 |
| Prizes/Raffle | $300 | | |
| **Total Expenses** | **$2,699** | **Total Income** | **$1,590** |

**Net Loss: $1,109**

*(Due to rain Picnic was postponed, thus incurring park cost twice)*


*With the Best Compliments from*

Hanuman Rachoor

REALTOR®



Please feel free to contact me if you are planning to buy, sell or lease any real estate properties through out New Jersey.

I can provide services in:

- Provide the comparative Market Analysis of the property
- Assist buyers in buying the primary or investment properties
- Assist sellers in selling their property
- Assist landlords or property owners to rent their Property
- Assist renters to find the right home for renting
- Any other residential and or commercial Real Estate needs.

PUBLICTRUST REALTY GROUP

Tel: (856) 426-3509

email: hanuman.rachoor@gmail.com

# మేడ్ ఇన్ అమెరికా

## - మందపాటి సత్యం

ఆఫీస్ నుంచి రాగానే ఆరు గంటలకి భోజనం చేయటం అలవాటైపోయింది. కారు డ్రైవ్ వేలో ఆపుతుండగానే, ప్రసూన డైనింగ్ టేబుల్ మీద అన్నీ సిద్ధం చేస్తుంది. బట్టలు కూడా మార్చుకోకుండా, ఆవురావురుమంటూ ఆత్మారాముణ్ణి శాంత పరుస్తున్నాను. గబా గబా తింటూంటే ప్రసూన ఎదురుగా కూర్చొని నెమ్మదిగా తింటూ, "మధ్యాహ్నం లంచ్ సరిగ్గా తినలేదా" అని అడిగింది. "తిన్నాను గానీ చాల్లేదు" అన్నాను, తినటం మాత్రం ఆపకుండా.

"రేపటినించీ ఏదన్నా స్నాక్ కూడా పాక్ చేసి ఇస్తాలే .. ఏ మూడింటికో తిందువుగాని:"అన్నది నవ్వుతూ.

"అలాగే" అన్నాను తినటం కొనసాగిస్తూ.

హఠాత్తుగా గుర్తొచ్చి అడిగాను "సరస్వతి ఏదీ" అని.

"ఎవరో ఫ్రెండ్ తో బయటకు వెళ్ళాలట, అక్కడే భోజనం చేస్తుందట" అన్నది ప్రసూన.

తల పైకెత్తి, అనుమానంగా అడిగాను "ఫ్రెండా, డేటా" అని. "ఫ్రెండే అనుకుంటాను, దాన్నే అడగరాదూ .. మేడ మీద ఉంది" అన్నది తను.

తినటం పూర్తి చేసి చేయి కడుక్కుంటూంటే ఫోన్ మోగింది. ఫీనిక్స్ నుంచి సుబ్బా రవు.

"ఏం బాబూ! ఏంచేస్తున్నావ్? డిన్నర్ గిన్నర్ ఐపోయాయా?" అన్నాడు.

"గిన్నర్ ఇంకా అవలేదు కానీ డిన్నర్ ఇప్పుడే ఐపోయింది. ఏమిటి ఇప్పుడు పిలిచావ్" అనడిగాను.

"ఇంకా మాలతి ఇంటికి రాలేదు, ఇవాళ ఆఫీస్ లో కొంచెం ఆలస్యమవుతుందట, నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి" అన్నాడు.

"చెప్పు" అన్నాను లేజీబాయ్ రిక్లైనర్లో నడుంవాలుస్తూ, సుబ్బారావు ఏదో పెద్ద కథే చెప్పబోతున్నాడని తెలుస్తూనే ఉంది.

"మా ఊళ్ళో బాలు అనబడే ఒక బాలసుబ్రహ్మణ్యం గారికి ఒక్కగానొక్క కూతురు, ఇరవ ఏళ్ళ క్రితం అమెరికాలోనే పుట్టింది. ఆ అమ్మాయి పేరు వసు. పోయిన సంవత్సరం ఇండియాకి వెళ్ళినప్పుడు హైదరాబాదులో కుమార్ అనబడే ఒక అబ్బాయిని ఏదో పెళ్ళిలో చూసి నచ్చింది. రెండు వైపుల వాళ్ళకి అంతా నచ్చడంతో పది రోజుల్లో పెళ్ళి కూడా ఐపోయింది.

"అమ్మాయి ఇక్కడే పుట్టింది కాబట్టి కుఱ్ఱాడికి వీసా ఇబ్బందులేమీ వచ్చుండవు" అన్నాను.

"అవును ఐదు నెలల్లో అతనిక్కడికి రాగలిగాడు" అన్నడు సుబ్బారావు.

"కాదు, కాదు కథక్కడే మొదలైంది, వసు టెలివిజన్ బ్రాడ్కాస్టింగ్ లో మాస్టర్స్ చేసింది, ఫీనిక్స్ లోనే ఎన్. బి. సి. అఫిలియేట్ టివీ స్టేషన్లో పని చేస్తుంది. కుమార్ ఇండియాలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివి ఆరేళ్ళు ఉద్యోగం కూడా చేశాడు, వసు సలహా మీదా మాస్టర్స్ ప్రోగ్రాంలో చేరాడు. రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే మంచి ఆఫర్స్ వస్తాయని" అన్నాడు.

"అవును దట్ హెల్ప్స్" అనాను.

వాళ్ళిద్దఱూ మహా ఐతే ఓనెల్రోజులు సుఖంగా ఉన్నారేమో, ఇద్దఱికీ ఏ విషయంలోనూ పడలేదు. అమ్మాయి పద్ధతి అబ్బాయికీ అబ్బాయి పద్ధతి అమ్మాయికీ ఏమీ నచ్చలేదు. వసుకి తెలుగు అర్థమవుతుంది కానీ మాట్లాడడం రాదు. ఆ అమ్మాయి ఇంగ్లీషు ఉచ్ఛారణ కుమార్ కి పూర్తిగా అర్థమయ్యేది కాదు. వసు మంగళసూత్రం తీసేసి డ్రెస్సర్లో పడేస్తే నిర్ఘాంతపోయాడు కుమార్. చీర కట్టుకోని, కట్టుకోవడం చేతకాని వసుని వింతగా చూశాడు. తన నిర్దుష్టమైన అభిప్రాయాలని సూటిగా చెప్పే వసుని అహంకారంతో అలా మాట్లాడుతున్నదని అపార్థం చేసుకున్నాడు. మగవాళ్ళతో అరమరికలు లేకుండా మాట్లాడుతున్న వసులో తను అనుకున్న భార్యని చూడలేక పోయాడు. భార్య ఉద్యోగం చేస్తుంటే తను కాలేజీకి వెళ్ళడం చిన్నతనంగా భావించాడు. ఉద్యోగం పురుష లక్షణం అనుకునే అతనికి భార్యే అన్నీ భరిస్తూంటే ఆర్థిక స్వాతంత్ర్యం లేక పతి క్షణం నరకంలా అనిపించింది. అలాగే వసుకి కూడా అతని పద్ధతి నచ్చ లేదు. కుమార్ కాఫీ తాగిన గ్లాసు అక్కడే వదిలేయడం, అన్నం తిన్న ప్లేటు బల్లమీదే వదిలేయడం, ఇంటి పనిలో ఏమీ సహాయం చేయకుండా టీవీకే అంకితమైపోవడం అమెరికాలో పెఱిగిన వసూకసలు నచ్చలేదు".

"అవును మఱి, ఇక్కడకు వచ్చాక ఇంటి పనులు ఇద్దఱం సమానంగా చేస్తాం కదా" నెమ్మదిగా అన్నాను, నన్ను ఫోనుకి వదిలేసి అన్ని పనులూ తనే చెసుకుంటున్న ప్రసూనని నవ్వుతూ చూస్తూ.

చిన్నపటినుంచీ తనతండ్రీ అన్న ఇంట్లో అన్ని పనులకి సహాయం చేయటం చూసిన వసుకి అతను బద్ధకస్తుళ్ళా కనిపించాడు. కాలేజీ లేని రోజున మధ్యాహ్నం నిద్ర పోయే కుమార్ని చూసి ఎందుకలా జీవితం వృధా చేసుకుంటావు అనడిగేది. ఆ సమయంలో ఏదైనా పార్ట్ టైం జాబ్ చేయచ్చు కదా అనడిగేది. కుమార్ని తన స్నేహితులకి పరిచయం చేసినా అతను వాళ్ళతో కలవలేక పోవడం ఆమెని నిరుత్సాహపర్చింది. వసూ, వాళ్ళ మిత్రులూ మాట్లాడుకొనే విషయాలు అమెరికన్ జీవితానికి సంబంధించి ఉండటవల్ల కుమార్కి ఉత్సాహంగా ఉండేవి కావు. అలాగే కుమార్ కి ఇష్టమైన ఇండియన్ రాజకీయాలూ తెలుగు సినిమా పాటల్లు సాహిత్యం వసూకర్థం అయ్యేవి కావు. అలా వాళ్ళిద్దఱి మధ్యా దూరం పెఱిగిపోయింది.

"మఱి వాళ్ళిద్దఱూ కావాలని పెళ్ళి చేసుకున్నారు కదా, ఆ సంగతి వాళ్ళు ముందెందుకాలోచించలేదూ? చదువూ సంస్కారం

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

# Save the Date



## Trimurthy Day Celebrations

**Sunday, March 31st, 2019**

at Sri Venkateswara Temple, Bridgewater, NJ





## Ugadi Celebrations

**Saturday, April 20th, 2019**

at Hammarskjold Middle School, East Brunswick, NJ

www.tfas.net

digitalaya • +91 9246578478

ఉన్న వాళ్ళే కనుక ఇద్దఱూ చెరో రెండు మెట్లు దిగి సర్దుకుపోతే వాళ్ళ జీవితం సుఖంగా ఉండేది కాదూ" అన్నాను రిక్లైనర్ చైర్ లో సుఖంగా పడుకుని ఊగుతూ.

"ఆ ప్రయత్నాలన్నీ చేశారు కానీ ఏమీ పని చేయలేదు. ఒకఱి మీద ఒకఱికి ప్రేమ బదులు ద్వేషం మొదలైంది. బాగా మనస్పర్ధలొచ్చాయి".

"మరి మీ బాలూ గారూ ఆవిడా పూబంతీ ఏమీ చేయలేక పోయారా" అనడిగాను.

"చెప్పి చూశారు కానీ వాళ్ళు మాత్రం ఏంచేస్తారు, అసలు సర్దుకుపోవాల్సిన వాళ్ళు ఎడముఖం పెడముఖం ఐపోయినప్పుడు. వసు రెండునెలల క్రితం విడాకులిచ్చింది" ఆగాడు సుబ్బారావు.

"అంటే పెళ్ళైన పది నెలలకే విడిపోయారన్నమాట. నన్ను సలహా అడిగితే అసలు వాళ్ళు పెళ్ళి చేసుకోకుండా ఉండాల్సిందనిపిస్తోంది" అన్నాను. అడక్కుండా ఉచిత సలహాలివ్వకు అని ప్రసూన రోజుకి రెండు సార్లైనా నాకిచ్చే ఉచిత సలహాని మఱచిపోయానా సమయంలో.

"ఎందుకనీ?" అడిగాడు సుబ్బారావు

"ఎందుకనా, అమెరికాకీ ఇండియాకీ సాంస్కృతికంగా ఎంత తేడా ఉందో మీ వసూకీ కుమార్ కీ అంత తేడా ఉంది. వసూ ఈజ్ మేడ్ ఇన్ అమెరికా, కుమార్ ఈజ్ మేడ్ ఇన్ ఇండియా అందుకని"

"మఱి మనలాంటి భారతీయులం ఇక్కడ అమెరికన్ సంస్కృతిలో భాగమైపోయి పౌరసత్వం తీసుకుని అమెరికన్స్ తో కలిసిపోయినప్పుడు, మఱి వీళ్ళిద్దఱూ ఎందుకు కలవలేక పోయారూ" అడిగాడు సుబ్బారావు.

అప్పుడే గుర్తొచ్చింది ఈ సుబ్బారవనబడే వీడు అక్కడ ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఇక్కడ అరిజోనా యూనివర్సిటీ దాకా డిబేట్లలో ఎప్పుడూ మొదటి బహుమతి గెలుచుకొనే వాడని. ఒక క్షణం ఆలోచించి అన్నాను, " ఇండియా నుంచి వచ్చిన మనకే కాదు, ఏ దేశం నుంచైనా సరే అమెరికాకొచ్చే ఇమ్మిగ్రెంట్స్ కి ఒక ముఖ్యోద్దేశం, ఇక్కడ సుఖంగా సెటిల్ ఐపోయి సాంకేతికంగా కానీ వ్యాపారపరంగా కానీ ఆర్ధికపరంగా కానీ వాళ్ళ కలలని నిజం చేసుకోవడం. అందుకని జీవితంలో చాలా ఎడ్జస్ట్మెంట్స్ చేసుకోవలసి వస్తుంది. చేసుకుంటాం. కానీ ఇక్కడ పుట్టి పెఱిగిన పిల్ల ఆలోచన అలా కాదు. ఇంట్లో వాళ్ళతో గోంగూర పచ్చడి తిన్నా వాళ్ళ బయట ప్రపంచం వేఱు. చాలా వఱకూ అమెరికనైజ్ ఐపోతారు. ఆ ఆలోచనల తీరూ భావాలూ ప్రవర్తనలో ఆ తేడా కనిపిస్తుంది. ముఖ్యంగా వాళ్ళకి 'నా' అనే నిర్దుష్టమైన వ్యక్తిత్వం వస్తుంది. చాలా మంది స్వతంత్రంగా బ్రతకటానికి ఇష్టపడతారు. భార్యాభర్తల్లో ఎక్కువ తక్కువలు ఉండటం వాళ్ళు సహించలేరు. కట్నాలు తీసుకొనే మగవాళ్ళంటే విలువ ఉండదు. ఇంట్లో పని చేయని మగవాళ్ళని సమర్ధించలేరు. "ఇద్దఱూ కలిసి ఇంటా బయటా జీవితాన్ని సమానంగా పంచుకోవాలి" అనే అభిప్రాయం వాళ్ళ నరనరాల్లో ఉంటుంది. ఇద్దఱికీ ఆర్ధిక స్వాతంత్రం కావాలి ఇండియా నుంచి వచ్చిన చాలామంది మొదటి తరం మగవాళ్ళలో ఆ భావన ఉండటం కష్టం. కొంతమందిలో ఆ భావన ఉన్నా అది భావపరంగానే ఉంటుంది కానీ చేతల్లో కనపడటం తక్కువ" ఆగాను.

"మఱి కొన్ని సందర్భాల్లో ఇలాంటి వివాహాలు ఏ గొడవా లేకుండా సుఖవంతంగా ఉంటున్నాయి కదా" అన్నాడు సుబ్బారావు.

"ఉండవని ఎవరన్నారు, అది ఇద్దఱి వ్యక్తిత్వాల బట్టీ ఉంటుంది. ఇద్దఱూ ఇక్కడ పుట్టి పెరిగినవాళ్ళలో కూడా పెళ్ళి చేసుకుని సుఖంగా ఉన్నవాళ్ళున్నారు, విడిపోయిన వాళ్ళున్నారు. ఇటువంటి విషయాల్లో స్టాటిస్టిక్స్ కన్నా ఆ వ్యక్తుల నైజాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందేమో" అన్నాను, నాకు ముప్ఫై ఏళ్ళనుంచీ తిండీ గుడ్డా బట్టా కారూ సంపాదించి పెట్టున్న స్టాటిస్టిక్స్ ని కొంచెం దూరం చేస్తూ.

"అంతేనంటావా" సాలోచనగా అన్నాడు సుబ్బారావు.

అతనలా అంటూంటే ఏదో అనుమానం వచ్చింది నాకు, మనసులో పెట్టుకోవడం ఎందుకని వెంటనే అడిగేశాను, "ఏమిటి సుబ్బారావు, అంత తరచి తరచి అడుగుతున్నావు, విశేషమేమీ లేదు కదా" అని.

సుబ్బారావొక్క క్షణం ఆగి అన్నాడు, "ఉందనుకుంటే ఉంది, లేదనుకొంటే లేదు. కృష్ణ .. అదే మా అబ్బాయి కృష్ణ .. ఫిలడేల్ఫియా నుంచి పిలిచాడు నిన్న.."

"ఫోన్ చేసి నాన్నా నేను ఇండియాలో పుట్టి పెఱిగిన అమ్మాయినే చేసుకుంటాను అని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు".

పెద్దగా నవ్వి అన్నాను, "మఱింకేమయ్యా .. సంతోషించాల్సింది పోయి .. దిగులుగా మాట్లాడతావేం?"

"ముందు ..నేనూ మాలతీ నువ్వన్నట్టుగానే సంతోషించాం. కానీ బాలూ గారమ్మాయి కథ విన్న తరువాత నాలో ఆలోచన ప్రారంభం ఐంది, అందుకనే నీ సలహా అడుగుదామని .. ఫోన్ చేశాను. ఇక్కడ పుట్టి పెఱిగిన వీడికీ అక్కడ నుంచి వచ్చే అమ్మాయికీ కంపాటిబిలిటీ ఉంటుందా, సుఖంగా ఉండగలుగుతారా అని"

ప్రసూన వచ్చి అక్కడే సోఫాలో కూర్చున్నది. తన ముఖం చూస్తే అసలు కథ అర్థం ఐనట్లు లేదు, పగలల్లా ఉద్యోగం చేసొచ్చి ఇంట్లో వంటా మిగతా పనులూ చేయడం వల్ల అలసటగా ఉన్నట్లుంది.

నా సలహా అడిగాడు కనుక అది ఉచితమే ఐనా ఉచిత సలహా అవదు కనుక, కొంచెం గొంతు పెంచి అన్నాను, " ఇందాక చెప్పాను కదా, అది వాళ్ళ వ్యక్తిత్వాల బట్టి ఉంటుంది అని, ఆ కంపాటిబిలిటీ ఉన్న పిల్లనే ఇచ్చి పెళ్ళి చేస్తే సరి"

అన్నానే కాని కొన్ని వేల మైళ్ళ దూరంలో ఉన్న ఈ కుఱ్ఱాడికి అక్కడికి వెళ్ళి అలాటి పిల్లని వెతికి పెళ్ళి చేసుకోవడానికి తగిన సమయం కానీ అవకాశం కానీ ఉంటుందా

"అదే మాలతి కూడా అంటున్నది ఇండియా వెళ్ళి మన వాళ్ళకి బాగా తెలిసిన సంబంధం చూసి వాళ్ళిద్దఱికి పరిచయం చేస్తే సరిపోతుంది. పెళ్ళి మాత్రం ఇప్పుడప్పుడే వద్దు అంటుంది. వాళ్ళి ద్దఱూ ఫోన్ మీదా ఈమైల్ ద్వారా ఉత్తరాల ద్వారా ఒకళ్ళనొకళ్ళు

Contd – page 30

# Telugu Fine Arts Society
# తెలుగు కళా సమితి

## Recognized following with Community Service Award during Diwali Celebrations



### Late Dr. Prem Nadiwada

In Recognition to his Dedicated Service to
TFAS as a Trustee and Supporter

### Smt. Prabha Raghunath

In Recognition to her
Dedicated Service to Carnatic Music
and Support to TFAS Community





### Sri. Ramakrishna Seethala

In Recognition to his Dedicated Service to TFAS
as Trustee, President, Advisor, Supporter
and Organizer of Sports Competitions

**Contd.. మేడ్ ఇన్ అమెరికా**

అర్ధం చేసుకుని అప్పుడు  పెళ్ళి చేసుకుంటే  బాగుంటుంది అని. అదే నాకూ సబబనిపిస్తున్నది. ఏమంటావు" అనడిగాడు.

"శుభం, మంచి ఆలోచన .. అలాగే కానివ్వు అంటాను" అన్నాను మనస్ఫూర్తిగా

మఱి కాసేపు అవీ ఇవీ మాట్లాడి ఫోన్ పెట్టేసి ప్రసూనకి ఆ కథ చెప్పబోతుంటే డోర్ బెల్ మోగింది, ప్రసూన వెళ్ళి తలుపు తీసింది. ఒక అమెరికన్ కుఱ్ఱాడు సన్నగా పొడుగ్గా ఉన్నాడు, నేను భయపడిందేదో జఱుగబోతున్నట్లుంది.

"ఐ యాం స్కాట్. ఐ కేం టు పికప్ శారా అన్నాడు"

ఈలోగా మా అమ్మాయి సరస్వతి గబగబా మేడమీదనుంచి వచ్చి, "హాయ్ స్కాట్ .. లెటజ్ గో.." అని మా ఇద్దఱికేసి చూసి, "బాయ్" అంటూ చేయి ఊపి అతనితో బయటకు వెళ్ళి పోయింది.

# కథ చెబుతా వింటారా?

## – వేణు వింజమూరి, చికాగో

కథ ఉద్దేశ్యం ఏమిటి? అసలు అధునిక తెలుగు కథ ఎప్పుడు మొదలైంది? ముందు ఎక్కడి నుంచి మొదలు పెట్టాలి, ఏవి తప్పనిసరిగా చదవాలి? అని నాకు కలిగిన సందేహం లోంచి పుట్టుకొచ్చిన కథే ఈ "తెలుగు కథ". చిన్నప్పటి నుంచి ఎన్నో కథలు చదివినా, అవన్నీ ఒక పద్ధతిగా కాకుండా, కనపడినవి కనపడినట్లు గా చదువుకుంటూ పోవడం వలన, కొన్ని ముఖ్యమైన కథలు కథకులు గురించి మట్లాడుతునప్పుడు అవగాహనా రాహిత్యంతో ఏదో అసంతృప్తి గా ఉండేది. అన్ని కలిపి ఒక సంపూర్ణ వ్యాసంలా వ్రాయాలని అనుకున్నా, అంతకంటే ఒక చిన్న కథలా చెబితే, చదివే వారికి సౌకర్యంగా ఉంటుందని ఈ చిన్నప్రయత్నం.

సెప్టెంబర్ 2017, వంగూరి ఫౌండేషన్, కేపిటల్ ఏరియా తెలుగు సొసైటి వారు వాషింగ్టన్ డి.సి లో నిర్వహించిన పదవ తెలుగు సాహిత్య సదస్సు లో స్వయంగా చదివి వినిపించే అవకాశం కలిగింది. భుజం తట్టి ప్రోత్సహించిన ఆప్తమిత్రులు కిశోర్, శరత్ అలాగే ప్రముఖ అమెరికా తెలుగు రచయితలు పెద్దలు వంగూరి చిట్టెన్ రాజు గారికి, ప్రొ||.అఫ్సర్ మహమ్మద్ గారికి, ప్రొ|| వేమూరి గారికి, నాసి (నారాయణ స్వామి) గారికి, భారతి భావరాజు గారికి, చాగంటి కృష్ణకుమారి గారికి, డా.|| శ్రీరాం శొంఠి గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

ఐదు నిమిషాల సమయం ఉండటంతో, లగేజి సీటు క్రిందకి నెట్టి బయటకి వచ్చాను.ప్లాట్‌ఫారం మీద పుస్తకాలు అమ్మే బండీవైపు నా అడుగులు పడ్డాయి. నచ్చిన రెండు పుస్తకాలు కొనేలోపు "దయచేసి వినండి, హౌరా వెళ్ళవలసిన ఫలక్ నామా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుటకు సిద్ధముగా ఉన్నది", అనే ప్రకటన చెవిన పడింది. పర్స్ లోంచి డబ్బులు తీసి షాపువాడికి యిచ్చాను. మీదే బోణి,రెండువేల నోటుకి చిల్లర లేదండి, ఇంకా ఏవైనా యిమ్మంటారా ? అన్నాడు షాపు వాడు, అన్యమనస్కంగానే తల ఆడించాను.

షాపువాడు ఇంకా ఏవో వెతుకుతునే ఉన్నాడు, రైలు కూతకి తుళ్ళిపడి! బాబు తొందరగా, తెలుగు కథలు ఏవైనాసరే అన్నాను బోగీ వైపు చూస్తూ. ఇంతలోనే మళ్ళీ, ఇంజిన్ శబ్దం, ఇంక ఏమి అలోచించ లేదు, గబాలున షాపు వాడి చేతిలోనున్న పుస్తకాలన్ని లాక్కుని, నా కంపార్టుమెంటు లోకి పరుగులు తీసాను, జనాల్ని తోసుకుని సీటు దగ్గర చేరేసరికి ముఖం పై చెమటలు. చేతిలో బరువు దింపి కర్చీఫుతో తుడుచుకొన్నాను.

ఖంగారులో చూసుకోనేలేదు కాని, చిల్లర దొరకని కొత్త రెండు వేల నోటుకి ఇరవయ్ కి పైగానే బుక్స్ వచ్చాయి. బోనస్‌గా రెండు మాసపత్రికలు, ఓ దినపత్రిక కూడా!.

ఏంటీ, యివన్నీ అమ్మడానికా? అన్నట్లు చూస్తున్న ఎదురు సీట్లోని తెల్లని మీసం,నల్లని జుట్టు తో బక్కపలుచగా ఉన్న పెద్దమనిషి చూపులకి, కాదు అన్నట్టుగా చిన్నగా నవ్వుతూ, ఒక్కో పుస్తకం వివరాలు చూడటం మొదలుపెట్టాను. వరుసగా కాశీమజిలీలు, దీపశిఖ, రచనా సర్వస్వం, నీలీ, అవ్వ తిరునాళ్ళ లో తప్పి పోయిందీ, తిలక్ కథలు, వైతరణి కివలా, జెన్ & సూఫి కథలు...........అన్నీ కొత్త గా, కలర్ ప్రింట్ లో, చాలా బాగున్నాయ్.

★★★★★★★★★★★★★★★

రైలు, స్టేషన్ దాటి వేగం పెంచింది, సిటీ లోని ఇళ్ళన్నీ వెనక్కి పారిపోతున్నాయి, లయ బద్ధంగా పట్టాల మీద ట్రైను పరుగుల శబ్దం.

మీకు కథలంటే ఇష్టమన్నమాట, అన్ని అవే కొన్నట్టున్నారూ, అంటూ ఎదురు

సీట్లోని వ్యక్తి కాస్త ముందుకువంగి, అందిన చా.సో. కథలు, తల్లి-పిల్లా చేతి లోకి తీసుకున్నారు.

చదవటం అంటే బాగా ఇష్టం, ప్రయాణాలలో కాస్త ఎక్కువ ఇష్టం'. ముక్తసరిగా చెప్పాను అలసిన ముఖం మీద చిరునవ్వు నటిస్తూ.

ఎక్కడికి ప్రయాణం, హౌరా దాకా? అడిగారు పెద్దాయన.

అవునండి, కలకత్తా లోని సాఫ్ట్‌వేర్ కంపనీ లో పని చేస్తున్నా, పండగకి వచ్చి తిరిగి వెళ్తున్నా, మరి మీరు? అంటూ బిడియం గానే ఎదురు ప్రశ్నించాను.

నేను ఖరగ్ పూర్ లో దిగాలి, సూటి గా చూస్తూ చెప్పారు.

ఇంచుమించు మా నాన్న వయసులో ఉన్న ఆయన, తన కొడుకు దగ్గఱకో కూతురు దగ్గఱకో వెళ్తున్నట్లుంది.

అక్కడ ఎవరైనా బంధువులు ఉంటారా? మరోసారి ప్రశ్నించా.

లేదు, అక్కడే పనిచేస్తున్నా ఇరవై ఏళ్ళు గా , అంటూ చెప్పారు.

ఏమిచేస్తారు అక్కడ?'

ఐ.ఐ.టి, ఖరగ్ పూర్ లో ప్రొఫెసర్ గా ఉన్నాను.

గ్రేట్ ! అని ఆశ్చర్యపోతూ, చేయి కలిపాను. నడుముకి బెల్ట్ లేకుండా చొక్కా ఇన్సెర్ట్ చేసుకుని, కాళ్ళకి కాన్వాస్ బూట్లు తొడుక్కున్న ఆయన గురించి వినగానే, తెలియ కుండానే నాలో

ఆసక్తి , గౌరవభావం కలిగాయి.

ఏ సబ్జెక్ట్ ?

ఎచ్.ఓ.డి, కెమికల్ డిపార్ట్ మెంట్.

కిటికీ లోంచి బయటికి చూపులు మరలిస్తూ, 'ఓ.కే', అన్నాను.ఈ కెమిస్ట్రీ అంటేనే అదో మిస్టరీ నాకు, ఇంకేం మాట్లాడుతాం, అని మనసు లో అనుకుంటూ.

ఎప్పటి నుంచి అలవాటు కథలు చదవటం? మళ్ళీ అడిగారు ప్రొఫెసరు.

చిన్నప్పటి నుంచి, నానమ్మ చెప్పిన భారత, భాగవతాల నుంచి మొదలయిందనుకుంటా ఇష్టం!', సొంతంగా చదవటం వచ్చిన తరువాత, నాన్న తెచ్చిన చందమామ, ఆ పైన తాతయ్య పర్సనల్ లైబ్రెరీ లో దొరికిన 'కథా సరిత్సాగరం', 'పేద రాసి పెద్దమ్మ కథలు' , అలాగే శలవుల్లో అమ్మమ్మ ఇంటికి వెళ్ళినప్పుడు అందుబాటులో ఉండే గ్రంధాలయాల్లో .తెలీకుండానే అలవాటు అయింది, వివరంగా చెప్పాను..

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

నల్లని కోటులో వచ్చిన టి. సి. గంభీరమైన స్వరం తో టికెట్ ప్లీజ్ అంటూ మా సీటు దగ్గరకు వచ్చారు. నాకు బెర్త్ కన్ఫర్మ్ అవ్వలేదు, ట్రై చేస్తారా? అంటూ, మొబైల్ ఫోను లో టికెట్ చూపిస్తూ అడిగారు ప్రొఫెసర్. సీజన్ కదా, గ్యారంటీ లేదు, రాత్రి కి చూద్దాం! అనుకుంటూ, వేరే సీటు వైపు నడిచారు టి.సి.

ట్రైన్, హైదరాబాద్ పొలిమేరలు దాటింది, చిన్నచిన్న పొదలు, గుట్టలు కనపడుతున్నాయ్. కిటికీ చువ్వల గుండా సూర్యుడు వెచ్చగా పొడుస్తున్నాడు.

చిన్నప్పుడే చాలా చదివినట్లున్నారే అని నవ్వుతూ అడిగారు ప్రొ||.

ఏమో? తెలియదు కాని, కనపడిన పుస్తకమైనా ఎవరైనా రికమండ్ చేసినదైనా ఏదైనా సరే, ఆసాంతం చదవకుంటే నిద్ర మాత్రం పట్టదు. తిరిగి నవ్వుతూ అన్నాను.

అవునా, అయితే మీకు నేను రికమండ్ చేస్తా, ఓ.కే నా? అందులో మీకు తెలిసినవి కూడా ఉండొచ్చు మరి, కిటికీ సగం మూస్తూ అన్నారు ప్రొ||.

కవ్వించినట్లు గా అనిపించిన ఆ మాటలు విని, భలే వారే ! చెప్పండి పర్లేదు, అన్నాను నేను.

బాలసాహిత్యంలో తప్పక చదవాల్సినవి నీతికథలు, ముఖ్యంగా పంచతంత్రం, పరమానందయ్య శిష్యులు, తెనాలి రామ కృష్ణుడు, అక్బర్-బీర్బల్, ఇలా అందుబాటు లో ఉన్నాయ్. అయితే మనం ముందుగా అధునిక తెలుగు కథ గురించి మాట్లాడుకుందాం.

వందేళ్ళ పైబడిన ఘనచరిత్ర నవ్య తెలుగు కథాసాహిత్యానిది. తెలిసినంత వరకూ గురజాడ వారి 'దిద్దుబాటు' తొలికథగా చెప్పబడుతుంది. బండారు అచ్చమాంబ తొలి స్త్రీవాద రచయిత్రి గానే కాకుండా తొలితరం తెలుగు కథకురాలిగా పేరుగాంచారు. ఆ క్రమంలో ఎందరో గొప్ప రచయితలు రచించిన కథలు, తెలుగువారి సొంతం. పాఠాలు బాగా లోతుగా చెప్పటం అలవాటేమో ప్రొ. గారికి ముఖ కవళికలు కాస్త గంభీరంగా మారాయి.

స్వల్ప విరామంలో ఊపిరి పీల్చి, మళ్ళీ చెప్పటం కొనసాగించారు ప్రొ. కా. రా మాస్టారు, మునిమాణిక్యం, మొక్కపాటి, శంకరమంచి, వేలూరి, మధురాంతకం, ఆవంత్స, భరాగో, కొలకలూరి, ఓల్గా, అల్లం, పాలగుమ్మి, భానుమతి రామక్రిష్ణ, తల్లావఝ్ఝుల, తులసి....చెప్పుకుంటూ పోతే ఎందరో. నిశిత దృష్టి, లోతైన అవగాహనా శక్తి, సృజనాత్మకత తో అందరూ తమ కలం పదును చూపించిన వారే.

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

మాటల్లోనే నల్లగొండ స్టేషను వచ్చింది, వేడి వేడి టీ తాగుతూ మాటలు కొనసాగించాం.

చాలా మంచి విషయాలు చెబుతున్నారే!, ఇంత మంది గొప్ప కథకులు ఉన్నారా?, మన తెలుగులో! నిజంగా తెలీదు, అన్నాను నేను.

నిజమే, ఈ కాలం పిల్లలకి "జె. కే. రౌలింగ్ ", "మార్వెల్ యాన్" ఎవరో తెలుసు కాని, వట్టికోట, సురవరం వంటి మన రచయితల గురించి తెలియదు, తెలుసుకోవాలన్న ఆసక్తి అంతగా ఉండటం లేదు. అసలు బాధ్యత గల పెద్దలకు విడమరచి చెప్పే తీరికే లేదు.

ప్రొ||. మాటలకు, కాస్త సిగ్గుతో నేను మౌనంగా ఉండి పోయాను, ఆయన కూడా చెప్పటం ఆపారు, ఇవేవి పట్టని రైలు మాత్రం మామధ్యన గల నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ వేగంతో ముందుకు దూసుకు పోతోంది.

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

కథలలో చాలారకాలు ఉన్నాయి, ప్రొ||. గారు చెప్పటం తిరిగి ఆరంభించారు, మనకు తెలిసిన నీతి, హాస్యం, జానపదం, చారిత్రాత్మకం, పురాణం, మాండలికాలు, ప్రాంత/ ఉపప్రాంతీయ కథలు, ఉదాహరణ కి రాయలసీమ కథలు, ఇందాక స్టేషన్ దాటామే, అదే నల్లగొండ కి చెందిన కథలు. రచయితలకి సహజంగా వారి నేలపై ఉండే అభిమానం వలన ఆయా సంఘాలుగా ఏర్పడి ఉత్తమ రచనలని అందుబాటులోకి తెచ్చారు. ఇవన్ని చదివితే భిన్న సంస్కృతులు, యాస, చరిత్రలపై అవగాహన ఏర్పడుతుంది.

అలాగే స్వాతంత్ర్య పోరాట కథలు, తెలుగు నేలలో జరిగిన గొప్ప ఉద్యమాలు, సాయుధ పోరాటం, అలాగే కార్మికులు, గ్రామీణ నేపథ్యం గా ఇలా సమాజం లో ప్రతి కోణాన్ని స్పృశించే ఎన్నో కథలు ఉన్నాయి.

ఇంతలో దూరంగా, ఎక్కడినుంచో, చక్కగా పాటపాడుతూ మెల్లిగా అడుగులేస్తూ మావేపు వచ్చాడు ఓ గుడ్డి బిచ్చగాడు, ఐదురుపాయల నాణాన్ని అతని చేతికి ఇస్తూ ప్రొ||. గారు

నాతో చెబుతున్నారు, అన్నట్లు చెప్పటం మరిచాను యాచకులు, వేశ్యా వృత్తి మీద కూడా కథలు ఉన్నాయి.

బ్యాగులోంచి రెండు అరటిపళ్ళు తీసి ఒకటి నాకు ఇస్తూ మళ్ళీ చెప్పటం కొనసాగించారు. అలాగే స్త్రీవాదం, దళిత, మైనారిటీ వర్గాల కథలున్నాయి. అనుభూతి ప్రధానమైనవి కొన్ని, ఆలోచనా పరంగా మరికొన్ని. అసలు ఏదో ఒక జీవిత రహస్యాన్ని వెలుగు లోకి తెచ్చేదే నిజమైన కథ.

★★★★★★★★★★★★★★

మాటల్లోనే గుంటూరు జంక్షన్ కి చేరువలో వచ్చాము, సిగ్నల్ పడకపోవడంతో రైలు ఆగిపోయింది. వేడివేడి సమోసా అంటూ అరుపు, మనసు అటువేపు లాగినాకాని, ప్రొ||. గారు మాట్లాడుతుంటే మొహమాటంతో ఆగిపోయాను.

మీరు చాలమంచి విషయాలు చెబుతున్నారు, ఇంతకాలం నేను పత్రికలలో వచ్చేవే చదివాను. ఎక్కువగా హాస్య ప్రధానమైనవి చదువుతా, ఈ మధ్యనే 'కథా రమణీయం', 'అచలపతి', పొత్తూరి హాస్యకథలు చదివాను అంటూ నేను ఇంకా అవేశంగా ఏదో చెప్పబోతుంటే, ప్రొ||. గారు మధ్య లోనే అడ్డు పడుతూ, మనకు అనువాద కథలూ ఎక్కువే, ముఖ్యంగా సంస్కృతం, బెంగాలి అలాగే రష్యా, చైనా, జపాన్ లాంటి విదేశాల నుంచి వేల కథలు తర్జుమా అయ్యాయి. అరేబియన్ నైట్స్, మాక్సిం గోర్కి, షేక్స్పియర్ కథలు ఇవి కొన్ని ఉదాహరణలు. కొన్ని సరళమైన అనువాదాలు మరిన్ని స్వేఛ్ఛానువాదాలు.

తెలుగువాళ్ళు తెలివైన వారు, అతి పురాతన శిలాసాసనాల దగ్గరినుంచి, తాళ/ తామ్ర పత్ర గ్రంధాల వరకు, అలాగే చైనా వాడు కనిపెట్టిన అచ్చుయంత్రాల నుంచి, అమెరికా వాళ్ళు ఇచ్చిన ఇంటర్నెట్ వరకు సాహిత్యపరంగా మన వాళ్ళు బాగా వాడుతున్నారు అని బిగ్గరగా నవ్వేసారు ప్రొ||. అన్నీ కలిపితే రెండులక్షలపైనే కథలు ఉండొచ్చు సుమారుగా!

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

అలా మాటలలో కొన్ని గంటలు గడిచిపోయాయి. కథల గురించి ఎన్నో అమూల్యమైన విషయాలు తెలుస్తున్నాయి. విశాఖ పట్టణం స్టేషన్ అనుకుంటా, ప్లాట్ ఫారం అంతా ప్రయాణీకుల తో హడావిడి. ప్యాంట్రీ వాడికి భోజనం ఆర్డర్ చేసి మళ్ళీ సంభాషణ కొనసాగించాం.

మనవారు ఉద్యోగ రీత్యా వివిధ దేశాలలో స్థిరపడటం వలన ఆ ప్రభావం సాహిత్యం లోను కనపడుతుంది. ఎందరో గొప్ప ఎన్. ఆర్. ఐ కథకులు, ఉదాహరణకి ఐరోపా, అమెరికా తెలుగు కథలు. ఇలా ఏనాడో మన కథ కూడా ఎల్లలు దాటింది. కథా వస్తువూ, శిల్పమూ మారిపోయాయి. అలాగే అమెరికా తెలుగు కథ అంటే స్వర్గీయ మల్లికార్జున రావు (మనకు తెలిసి అచ్చయిన తొలి ఉత్తరమెరికా రచయిత). ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించడానికి అ. జో. వి. భో కందాళం, వంగూరి ఫౌండేషన్ లాంటి గొప్ప సంస్థలు ఆవిర్భవించాయి. అలా మట్లాడుతూనే చిన్నగా వెనక్కి ఒరిగి, ఐదు నిమిషాలు కునుకు తీసారు ప్రొ||.

బయట చిన్నగా వర్షం, పొలాలు పచ్చగా కనపడుతున్నాయ్. మా ప్రయాణం పలాస దాటి భరంపురం మీదుగా భువనేశ్వర్ వైపు పరుగులు తీస్తుంది. ఇంతలో భోజనం వచ్చింది.

మళ్ళీ చెబుతూ, ఒకప్పుడు కథకులు అలాగే పాఠకులు తెలుగు నేలలోనే కాకుండా, ఎక్కువ గా తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, ముంబాయి, డిల్లీ, మధ్య ప్రదేశ్ లలో కూడా ఉండే వారు సభలు సమావేశాలూ ఉండేవి. తరం మారిపోతుంది, అలాగే రచనలు తగ్గుతున్నాయి. రాశి తగ్గినా, ఇంటెర్నెట్టు పుణ్యమా అని, ప్రపంచంలో ఎక్కడ సాహితీ ప్రియులు కలిసినా కొంతవరకు తెలిసి పోతుంది.

మధ్యలో నవలా సాహిత్యం విజృభించినా, కథల స్థానం మాత్రం చెక్కుచెదర లేదు. అయితే నిబద్ధత తో కథలు రాసే రచయితలు సంఖ్యా పరంగా తక్కువే. మరి కొందరు ఔత్సాహికులు, ఈ కొద్దిమందే తెలుగు పాఠకులకి అక్షర సూర్యుళ్ళు నిట్టూరుస్తూ చెప్పారు ప్రొ||. గారు.

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

మీకు ఇంకా బెర్త్ కన్ ఫర్మ్ అవ్వలేదు గా, కాసేపు పడుకుంటారా? అంటూ అడిగాను.

'నాకు ఇంకా నిద్ర రావట్లేదు, కాసేపు ఏదైనా కథ చదువుకుంటా! సేద తీరటానికి ' నవ్వుతూ చెప్పారు ప్రొ||.

ఇంత లో 'బుక్స్, స్టొరీబుక్స్.. ' అంటూ ఓ నూనుగు మీసాల కుర్రాడు రైల్లో అమ్ముతున్నాడు.

బాబు ఏం బుక్స్ ఉన్నాయ్? అడిగారు ప్రొ||.

కోన్సి లాంగ్వేజ్? తమిళ్, బెంగాలి, ఇంగ్లీష్ ... అంటూ వాడు ఇంకా ఏదో చెప్పే లోగా ,' ఏం తెలుగు లేవా ? ' ప్రొ||. అడిగారు.

భుజం పైన ఉన్న అట్టా డబ్బా దించి గబగబా ఐదారు పుస్తకాలు చేతికి ఇచ్చి, 'చూస్తూ ఉండండి, మళ్ళీ వస్తా ' అంటూ వెళ్ళి పోయ్యాడు. మెచ్చిన కథ, పసలపూడి, సవతి తమ్ముడు బుచ్చిబాబు కథలూ ఉన్నాయి అందులో, అన్నీ నాకు కొత్తేకావడంతో, తెలుగు లో ఎలాంటి కథలు చదవాలి, అసలు ఎక్కడ దొరుకుతాయ్ ఇవన్ని? అని ప్రొ||. ని అడిగాను.

ఒకప్పుడు, హైదరాబాదులో అయితే అబిడ్స్, సుల్తాన్ బజార్, మా విజయవాడ అయితే బీసెంట్ రోడ్డు. ఇప్పుడంతా ఆన్ లైన్ షాపింగే కదా, మీ అరచేతి లోనే దొరుకుతాయ్ అన్నారు ప్రొ||.

ఆణిముత్యాల లాంటి కథలని, ఏరి కోరి మరీ అందించే, నవ్య నీరాజనం, నవీన్ కథ

సంపుటి ,వంశీ కి నచిన కథలు.. ఇలాంటివి తప్పక చదవాలి. పత్రికలు నిర్వహించే పండగ పోటీల ఉత్తమ కథలు, అలాగే సుకథ, మధురవాణి.కామ్, వాకిలి.కామ్ లాంటి వెబ్ పేజీ లు అన్నీ చదవొచ్చు. బాగా చదివి, ఆసక్తి ఉంటే మనమూ కథకులమవ్వొచ్చు అన్నారు ప్రొ||. ఎక్కడో నా మనసు లోతుల్ని తట్టిన భావన.

నైట్ డ్యూటీ లో ఉన్న రైల్వే పోలీసు అనుకుంటా, ప్రయాణీకులకు జాగ్రత్తలు చెబుతూ లైట్స్ ఆర్పి వేస్తున్నారు. ఎదురెదురుగా కాళ్ళు చాపుకుని పడుకోబోయే ముందు ప్రొ.



# CHOOSING THE RIGHT REALTOR DOES MAKE A DIFFERENCE

## THINKING OF BUYING, SELLING, OR RENTING?

## Mithra Shenoy

*Why Should You Choose Mithra?*

- Over 15 years of experience in Mercer & Middlesex County
- Superior level of service & Innovative Marketing Strategies
- Excellent Negotiation Skills

**Proud Recipient of NJAR Circle of Excellence Awards since 2010**



"Mithra can find the perfect home to fit every budget and lifestyle "

**609-933-9312**

**mshenoy05@gmail.com**

Gloria NILSON & Co
REAL ESTATE

అన్నారు, 'మన కథలలో క్రైం, థ్రిల్లర్స్ చాలానే ఉన్నాయ్'. ఎక్కడో విన్న టైటిల్ 'దొంగలున్నారు జాగ్రత్తా' అనడంతో, ఇద్దరం ముసిముసి నవ్వులతో నడుం వాల్చాం. .

★★★★★★★★★★★★★★★★★★★★★★★★

వేకువ జామున అలికిడి కి మేల్కొన్నా. తన లగేజి తో నిలబడిన ప్రా||. 'నా స్టేషన్ వస్తోంది మరో సారి కలిస్తే మరిన్ని కబుర్లు కథలు చెప్పుకుందాం. ఓపిగ్గా విన్నందుకు మీకో గిఫ్ట్ ' అంటూ నా చేతిలో ఎదో కవరు పెట్టి డోరు వద్దకి నడిచారు. కదులుతున్న రైలు నుంచి ఆయాన కి టాటా చెబుతుంటే, ఆత్మీయులు దూరమవుతున్నభావన. నా ఇంకో చేతి లో ప్రా||. గారి కానుక 'అమరావతి కథలు'.

ఆ తరువాతి నాలుగు గంటలు, నాలుగు యుగాలుగా గడిచాయ్, మనసు మనసు లో లేదు.

ఖాళీగా ఉన్న ఎదురు సీట్లో ఎవరో కూర్చుని మాట్లాడ్తున్నట్లు, ఎవరా అనిచూస్తే, కాసేపు చిన్నప్పుడు కథలు చెప్పిన తాతయ్య లాగా, పబ్లిక్ లైబ్రేరియన్ లాగా, పుస్తకాలమ్మే కుర్రాడిలాగా, మా తెలుగు టీచర్ లాగా మరికాసేపు స్వయంగా గురజాడవారి లాగా అనిపించింది.

'బాగా చదివి ఆసక్తి ఉంటే మనమూ కథకులమవ్వొచ్చు' అన్న ప్రా. గారి మాట మళ్ళీ మళ్ళీ ప్రతిధ్వనిస్తోంది. ఇన్నేళ్ళలో తొలిసారిగా నా ప్రయాణం ఒక 'కథ' లా అనిపిస్తోంది.

హౌరా వచ్చింది, జనాలంతా రైలు దిగిపోతున్నారు, కాని నాకు మాత్రం దిగాల్సిన చోటే నా ప్రయాణం కొత్త గా మొదలైనట్లు అనిపిస్తోంది, దిగే ముందు ప్రా. గారి మాట మళ్ళీ గుర్తొచ్చి, కథల ప్రపంచం వైపు తొలిఆడుగు వేసాను. ★★★★★★







# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite 201**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**



**CPA & CGMA**
**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**

**Prompt & Individual Attention by a CPA**
For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits
CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605

श्रध्दा

# SAI DATTA PEETHAM
## & CULTURAL CENTER
## SHIRDI IN AMERICA®

सबूरी

Address: 902, Oak Tree Road, Suite #100, South Plainfield, NJ 07080
Email- info@saidattanj.org, Telephone: 732-809-1200, 516-359-8178(M)

# Sai Datta Peetham
# Shirdi In America



## Shirdi Sai Maha Samadhi
### Centenary (100 years) Celebrations

As part of Shirdi Sai Baba's Centennial celebrations Sai Datta Peetham successfully completed various Devotional, Cultural, and Humanitary Service activities.
(03/18/2018) through Baba Punya Thithi (10/18/2018)

## Conducted
## Shirdi In America Bhoomi Puja
## on October 18, 2018

Nirmana Seva Sponsorship
Each Sq.Foot $251



Shirdi in America Location: 583 South Middlebush Road, Somerset, NJ 08873.

## 2nd Laksha Lalitha Mahayagnam

Sai Datta Peetham successfully completed Shri Lalitha Sahasranama stotra parayana Maha Yagna. Devotees across the globe chanted Lalitha Sahasra Nama Stotra Parayanam more than 100,000 (1 lakh) times for World Peace



## We offer all kinds of Priest Services

**Contact: 732 809 1200 | www.saidattanj.org**

# వానల్లు కురవాలి దేవుడా

వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతికే రైతు ప్రకృతి మీద ఆదారపడి ఉంటాడు. వర్షం సకాలంలో కురిస్తే సంబరం,కురవకపోతే ఇక నువ్వే మాకు దిక్కు అంటూ వానదేవున్ని స్తుతిస్తూ పాడుకునే పల్లెగీతం ఇక్కడ వానల్లు కురవాలి దేవుడా  అనే కవితని పొందుపరిచాను.   – MK

వానల్లు కురవాలి దేవుడా
వరిచేలు పండాలి దేవుడా
పంట  మాగాణి ల్ల పల్లె మాలక్ష్మి విరియాల
ఊరు ఊరంతా  జాతరై పోవాల
ధాన్యాలు గడపల్లు చేరాలి,గాదెల్లు నిండాలి
ఇల్లు ఇల్లంతా కళకళలాడాల
పంట మాలక్ష్మి సిరులు కురిపించ
రైతన్న సంతోషం సంబరమై
సంబరాలు చేయాల దేవుడా ||

పిల్ల కాలువా పారుతుంటే
ఏటి గట్టున  పల్లె ( పడుచు) భామలు
ఆడుతుంటే --------!
హైలెస్సా అని సాగుతుంటే
వానల్లు కురవాలి దేవుడా
వరిచేలు పండాలి దేవుడా||

కోలాటం కొంగొత్త పాటలు కడుతుంటే
కుర్రకారు ఈలలతో హోరెత్తి
చిందులు వేసింది
డూడూ బసవన్నలు డోలు,సన్నాయి,మద్దెల
లయబద్ధంగా తలలాడిస్తుంటే (ఊపుతుంటే)

వానల్లు కురవాలి దేవుడా
వరిచేలు పండాలి దేవుడా||

ముదితలు  కొప్పులు ముడిచి
పిండివంటలు  అరటి ఆకున కూర్చి
వడ్డన  చేస్తుంటే
పిల్ల-పాపలు కొత్త బట్టలు
ధరియించి గెంతులు వేస్తుంటే
వానల్లు కురవాలి దేవుడా
వరిచేలు పండాలి దేవుడా||

మాగాణి భూములు సిరులు పండించ
బంజరు భూములు తిరునాళ్ళ జాతరై
ప్రభల ధగధగలు
పల్లెంతా ప్రకాశించే
మళ్ళీ ఏటికి పండుగ రావాలంటూ
వానదేవుడ్ని వేడుకుంది
వానల్లు కురవాలి దేవుడా
వరిచేలు పండాలి దేవుడా
ధాన్యాలు గడపల్లు చేరాలి,గాదెల్లు నిండాలి
ఇల్లు ఇల్లంతా కళకళలాడాల
ఊరు ఊరంతా  జాతరై పోవాల.

---

## TFAS Diwali Celebrations - Nov 2018 : Artists



**Nikhil**
(Cine Actor)



**Avika Gor**
(Cine Actress)




**LV Revanth**
Indian Idol
(Playback Singer)



**Prudhvi**
(Playback Singer)



**Mounima**
(Playback Singer)



# CENTER FOR KUCHIPUDI DANCE





## KUCHIPUDI, FOLK, FUSION DANCE CLASSES FOR ALL AGES AND LEVELS AT

- SOMERSET
- EDISON
- WEST WINDSOR
- MONROE
- BORDENTOWN
- SOUTH JERSEY
- KENDALL PARK



**CENTER FOR KUCHIPUDI DANCE**

**Artistic-Director : Indira Sreeram**

(A dance school with more than 20 yrs of experience in the Tristate)

For more info :please call or email: 732-476-8745 (cfkdance@gmail.com)

**http://www.kuchipudidancecenter.com**

With Best Compliments from...

# SIDDHENDRA
## KUCHIPUDI ART ACADEMY

**Swathi Atluri**
Artistic Director
732 429 2948
kuchipudi_usa@yahoo.com



**NJ, NY, CONNECTICUT AND PENNSYLVANIA**

# Accelerating Digital Transformation in Financial Services

Global payments and capital markets software leader trusted by over 100 financial institutions worldwide

volantetech.com


**Global Headquarters**
Harborside 5,
185 Hudson Street, #1605
Jersey City, NJ 07311, USA
Office +1 (201) 258-7459

**Europe and Asia**
Level 17, Dashwood House,
69 Old Broad Street,
London, EC2M 1QS, UK
Office +44 (0) 207 562 8302

**Latin America**
Paseo de la Reforma 296,
Juárez, 06600 Ciudad de México
CDMX, México
Office +52 (55) 8000 6381

**Middle East and Africa**
33rd Floor, HDS Business Centre,
Cluster M, Jumeirah Lakes Towers,
Dubai, UAE. P.O. Box 487282
Office +971 (0)4 364 1213